RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త


తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్‌గిరి సంపుటి : 3 సంచిక : 360 శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు : 4 వెల : రూ. 2.00

## జీ7 దేశాలకన్నా వేగంగా భారత్ ఆర్థిక వృద్ధి

న్యూఢిల్లీ : భారత్ ఆర్థిక వృద్ధి వేగంగా దూసుకెళుతోంది. జీ7 దేశాలకన్నా మెరుగ్గా అభివృద్ధి సాధిస్తోంది. ఆ గణాంకాలను సంపద నిర్వహణ సంస్థ ఈక్విరస్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. "చాలా జీ7 దేశాల కన్నా నిర్మాణాత్మకంగా భారత్ మంచి స్థానంలో ఉంది. ఇదొక అద్భుతమైన మార్పు. ఒకపక్క అమెరికా వృద్ధి రేటు పడిపోతోంది. అదే సమయంలో ప్రపంచ జీడీపీ వృద్ధి (2025–2030)లో భారత్ సహకారం 15 శాతానికి పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు" అని ఆ నివేదిక తెలిపింది. గ్రామీణ ఎఫ్ఎంసీజీ డిమాండ్ పట్టణ ప్రాంతాలను మించిపోయిం దని చెప్పింది. విధాన ఆధారిత మూలధన వ్యయం 17.4 శాతం పెరిగిందని తెలిపింది. గ్లోబల్ జీడీపీ సహకారంలో జపాన్ (1 శాతం కన్నా తక్కువ), జర్మనీ (1.3 శాతం) కన్నా భారత్ ఎంతో మెరుగ్గా ఉంటుందని స్పష్టం చేసింది. తలసరి వ్యయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడా చాలా తగ్గిపోయిందని వెల్లడించింది.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు..

హైదరాబాద్, జనవరి 22: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆరస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను అందజేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది.

ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్?కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.

**హరీష్ రావు రియాక్షన్..** ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్?ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.




హైదరాబాద్ / దావోస్, జనవరి 22: వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జుర్గాన్స్?తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. గురువారం దావోస్‌లో వరల్డ్ ఎనకామిక్ ఫోరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ లో వీరి కీలక భేటీ జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సు ఏర్పాటును సీఎం రేవంత్ ప్రతిపాదించారు. ఏటా జులైలో నిర్వహించే ఈ ఫాలోఅప్ ఫోరం కార్యక్రమంపై ఇరువురూ చర్చించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఈ సందర్భంగా డబ్ల్యూఈఎఫ్ ఎండీకి ముఖ్యమంత్రి వివరించారు. అలాగే.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంపై రోడ్ మ్యాప్‌ను కూడావీరు ప్రస్తావించారు. తెలంగాణ విజన్?కు భాగస్వామ్యంగా నిలుస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎండీ జెరెమీ జుర్గాన్స్ హామీ ఇచ్చారు. ఇక హైదరాబాద్‌లో ప్రభావవంతమైన మానవ వనరులపై ప్రశంసలు జల్లు కురిపించారు జుర్గాన్స్. C4IR తెలంగాణ పురోగతిపై డబ్ల్యూఈఎఫ్ ఎండీ సంతృప్తి వ్యక్తం చేశారు. భారత్‌లో తొలి థీమాటిక్ C4IRగా తెలంగాణకు గుర్తింపు వచ్చినట్లు అయింది. భారత్ ఫ్యూచర్ సిటీలో రూ. 5వేల కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు యూపీసీ వోల్ట్ సంస్థ ముందుకొచ్చింది.

ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఆ సంస్థ ఎంవోయూ చేసుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్‌తో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బృందం సమావేశమైంది.




## నైని కోల్ బ్లాక్ టెండర్ల రద్దు అంశం.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాలివే

న్యూఢిల్లీ/హైదరాబాద్, జనవరి 22: తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్? బ్లాక్? టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి మూడు రోజుల సమయం ఇచ్చింది కేంద్రం. మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు.



## జార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్..15 మంది మావోయిస్టులు మృతి

ఝూర్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం పశ్చిమ సింగ్భూమ్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు 15 మంది మావోయిస్టులు మృతి చెందారు. కిరీబురు పోలీస్‌స్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పతిరామ్ మాంఝీ అలియాస్ అనల్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి తలపై ఆరు రాష్ట్రాల్లో మొత్తంగా రూ. 5కోట్ల వరకు రివార్డ్ ఉంది. గత కొన్నేళ్లుగా మావోయిస్టు ఆర్గనైజేషన్‌లో అనల్ కీలకంగా పనిచేస్తున్నాడు. భద్రతా బలగాలపై భారీ దాడులకు ఇతడే పథక రచన చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎన్‌కౌంటర్, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని అధికారులు భావిస్తున్నారు.

# దావోస్ వేదికగా తెలుగు నేతల భేటీ

## విద్యా, ఐటీ రంగాల అభివృద్ధిపై రేవంత్ - లోకేష్ చర్చలు



దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల కలయిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని లోకేష్ శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. అంతర్జాతీయ వేదికపై ఇద్దరు యువ నేతలు ఇలా కలిసి కనిపించడం ఉభయ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు సంకేతంగా కనిపిస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా రెండు రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా విద్యా రంగంలో తీసుకురావాల్సిన విప్లవాత్మక మార్పులు, ఐటీ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, యువతకు అవసరమైన స్కిల్ డెవలప్?మెంట్ (నైపుణ్యాభివృద్ధి) వంటి అంశాలపై ఇరువురు నేతలు తమ ఆలోచనలను పంచుకున్నారు. రెండు రాష్ట్రాలు పోటీ పడుతూనే, పరస్పర సహకారంతో ముందుకు సాగడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారానే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలు చేస్తున్న ఐటీ విధానాలు, ఏపీలో ప్రవేశపెడుతున్న నూతన సంస్కరణల గురించి లోకేష్ ఈ భేటీలో ప్రస్తావించారు. భవిష్యత్తులో ఐటీ హబ్?లుగా రెండు రాష్ట్రాలను ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు అవసరమైన వ్యూహాలపై ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. మరోవైపు, ఇదే దావోస్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కూడా సీఎం రేవంత్ రెడ్డి కలిసే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ వీరిద్దరి భేటీ జరిగితే, అది రెండు రాష్ట్రాల మధ్య ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి, పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతాన్నిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సు తెలుగు రాష్ట్రాలకు భారీ పెట్టుబడులను తీసుకువస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భద్రతా సిబ్బంది వెళ్తున్న ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 10 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోగా.. మరి కొందరు గాయపడ్డారు. భదేర్వాహ్–చంబా రోడ్డులోని ఖన్నీ పర్వత ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. లోయలో పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వెంటనే రంగంలోకి దిగిన ఆర్మీ, పోలీసులు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన వారిని ఉధంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు.

**లెఫ్టినెంట్ గవర్నర్ సంతాపం..** ఈ ప్రమాదాన్ని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ధ్రువీకరించారు. ఈ ప్రమాదంలో 10 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయినట్లు సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ 'ఎక్స్?' వేదికగా వెల్లడించారు. ప్రాణాలు కోల్పోయిన జవాన్ల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. 'దోడాలో జరిగిన దురదృష్టకర ఘటనలో 10 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరం. మన సైనికుల అత్యుత్తమ సేవ, త్యాగాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి' అని సిన్హా పోస్ట్ చేశారు.




## 2026 అసెంబ్లీ ఎన్నికలు.. విజయ్ పార్టీ గుర్తు 'విజిల్'

తమిళనాడు అసెంబ్లీకి కొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నటుడు విజయ్ పార్టీ తమిళిగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గురువారం విజిల్ గుర్తును కేటాయించింది. అలాగే మరో నటుడు కమల్‌హాసన్ పార్టీ మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం)కు 'బ్యాటరీ టార్చ్' గుర్తును కేటాయించినట్లు వెల్లడించింది. తమ పార్టీకి ఎన్నికల గుర్తు కేటాయించాలని కోరుతూ టీవీకే నవంబర్ 11న ఈసీని ఆశ్రయించింది. శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుర్తింపుపొందని రాజకీయ పార్టీలు గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల కమిషన్? సూచించిన నేపథ్యంలో వినతిని సమర్పించింది. అలాగే కమల్ పార్టీ నవంబర్‌లో వినతి పత్రం అందించింది. ఈ రెండు పార్టీలు కొన్ని చిహ్నాలు ఉన్న జాబితాను అందించి, వాటిలో ఒకదానిని కేటాయించాలని విజ్ఞప్తి చేశాయి. 2019 లోక్?సభ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్?ఎం ఈ బ్యాటరీ టార్చ్ గుర్తుపైనే పోటీ చేసింది.

**మళ్లీ ఎన్డీయే కూటమిలోకి ఏఎంఎంకే...** తమిళంతో పాటు తెలుగులోనూ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు విజయ్. ఆయన నటించిన సినిమాలు తెలుగులోనూ విడుదల అవుతుంటాయి. ఫుట్‌బాల్ ఆట నేపథ్యంలో అట్లీ దర్శకత్వం వహించిన బిగిల్ సినిమా.. మన దగ్గర 'విజిల్' పేరుతో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఇదే పేరుతో ఉన్న గుర్తుతో విజయ్ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.



## ధాన్యం సేకరణతో 14.2లక్షల మంది రైతులకు లబ్ధి: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ : ప్రతికూల పరిస్థితులు ఉన్నా.. ధాన్యం సేకరణను విజయవంతం చేశామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

2025–26 ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై బేగంపేటలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ధాన్యం సేకరణతో 14.2 లక్షల మంది రైతులు లబ్ధిపొందారని చెప్పారు. రూ. 18,444 కోట్ల మేర వారి ఖాతాలకు చెల్లింపులు చేశామన్నారు. ఈ సమీక్ష సమావేశానికి పౌరసరఫరాల శాఖ ముఖ్యకార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు హాజరయ్యారు.

# సంపాదకీయం

## విశాఖ స్టీల్ ప్లాంట్ పై పొలిటికల్ హీట్.. సడన్ గా ఏం జరిగింది?

ఏపీ రాజకీయాల్లో తాజాగా రేగిన విశాఖ స్టీల్ ప్లాంటుపై రాజకీయ దుమారం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ విషయంలో అధికార, ప్రతిపక్షాలు పోటాపోటీ ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు ప్రతి విమర్శలతో దుమ్ము రేపుతున్నారు. ఇక ఇరుపార్టీలకు మద్దతుగా మెయిన్ స్ట్రీమ్ మీడియాతోపాటు యూటూబ్ చానళ్లలో ప్రత్యేక కథనాలు వస్తున్నాయి. దీంతో స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ అంశం పెను తుఫాను మాదరిగా రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోందని అంటున్నారు. ఇరుపక్షాల వాదనలతో కార్మికులు తీవ్ర గందరగోళాన్ని ఎదుర్కొంటున్నారు. ప్లాంటును పరిరక్షించాల్సిన నేతలు ఇలా దుమ్మెత్తుపోసుకోవడంతో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని జుట్టు పీక్కుంటున్నారు. ఇటీవల నిర్వహించిన సీఐఐ సమ్మిట్ లో స్టీల్ ప్లాంటు ఉద్యోగుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలతో వైసీపీ విమర్శలకు పదును పెట్టింది. స్టీల్ ప్లాంటును వైట్ ఎలిఫెంటుగా మార్చేశారంటూ సీఎం చేసిన కామెంట్స్ ను అవకాశంగా తీసుకున్న వైసీపీ.. ప్లాంటును ప్రైవేటీకరణకు దారులు వేస్తున్నారని మండిపడుతూ విమర్శలు చేస్తోంది. అంతేకాకుండా తన వాదనను నిజమని నిరూపించుకునేలా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ఇదే సమయంలో కొందరు యూట్యూబర్లు స్టీల్ ఇష్యూపై ప్రత్యేకంగా వీడియోలు చేస్తూ దుమారం రేపుతున్నారు. మరోవైపు సీఎం వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కార్మికులు కష్టపడి పనిచేయకపోతే, ఎంత పెద్ద సంస్థ అయినా తెల్ల ఏనుగులా మారిపోతుందన్న ఆలోచనతోనే సీఎం ఉదహరించారని అంటున్నారు. సీఎంగా చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే ప్లాంట్ రక్షణ కోసం దాదాపు రూ.15 వేల కోట్లు సమకూర్చారని అంటున్నారు. అంతేకాకుండా ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమంటూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే తటస్థ జర్నలిస్టులుగా గుర్తింపు పొందిన కొందరు ఈ విషయంలో సీఎం చంద్రబాబును తప్పుపట్టేలా వీడియోలు చేయడంతో వివాదం మరింత ముదురుతున్నట్లు కనిపిస్తోందంటున్నారు. అయితే చంద్రబాబు వ్యాఖ్యల తర్వాత టీడీపీ ఈ విషయంలో కాస్త డిఫెన్సులో పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్లాంటును రక్షించాలంటూ కార్మికులు సుమారు 900 రోజులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం తిరుగులేని అధికారం చెలాయించినా ప్లాంటు కోసం ఏమీ చేయలేకపోయిందనే విమర్శలు వినిపించేవని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు తన నిరసనలను ఉపసంహరించుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేయడంతో ప్లాంటు రెండో ఫర్నేసు కూడా పనిచేయడం ప్రారంభమైంది. ఈ విషయాన్ని ప్రచారం చేసుకోవడంలో వెనకబడిన అధికార కూటమి.. వైసీపీ విమర్శల తర్వాత ఎక్కువగా ఆత్మరక్షణలో పడిందని అంటున్నారు. దీంతో నష్టనివారణ చేయడంపై ఫోకస్ చేసిన కూటమి పెద్దలు వైసీపీని ఎదుర్కోవడంపై మల్లగుల్లాలు పడుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఎపిసోడ్ ద్వారా వైసీపీ చాన్స్ దొరికితే ఎలా వెంటాడుతుందనేది అధికార కూటమి అర్థం చేసుకోవాలని ఆ పార్టీ సానుభూతిపరులు సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్ మాట్లాడేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలని ఈ వివాదం హెచ్చరిస్తోందని అంటున్నారు.

## నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి

### : జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి




శామీర్ పేట, జనవరి 22 ( గరుడ వార్త) : రోడ్డు ప్రమాదాల నివారణ కు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని జిల్లా ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో లో భాగంగా గురువారం శామీర్ పేట రహదారిపై ప్రమాదాలు అధికంగా జరుగుతు న్న బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటిం చాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పక ఉపయోగించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటిస్తే తమ ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలు సైతం సురక్షితంగా ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా రాత్రిపూట వాహనాలు నడిపే వారు ఉదయం పూట, ఉదయం పూట వాహనాలు నడిపే వారు రాత్రి



పూట తప్పనిసరిగా తగినంత విశ్రాంతి తీసుకున్నా కే ప్రయాణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎస్ఐ శశిశివర్ధన్ రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ రెడ్డి, ఏఎంవీఐ కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఏఈ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సాగిన మల్లన్న జాతర

### స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం భాజా భజయించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి




శామీర్ పేట, జనవరి 22 (గరుడ వార్త) : అంగరంగ



వైభవంగా కన్నుల పండుగగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర నిర్వహించారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశవరం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న జాతర జరిపారు. ఉదయం స్వామి వారి కళ్యాణం, అనంతరం అగ్నిగుండాలు తొక్కుట, సాయంత్రం స్వామివారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## పొన్నాల్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### : కాంగ్రెస్‌లో చేరిన మ్యాడబోయిన వెంకటేష్ ముదిరాజ్ వారి అనుచరులు



శామీర్ పేట, జనవరి 22 ( గరుడ వార్త) : బీఆర్ఎస్ ఉద్యమకారుడు మ్యాడబోయిన వెంకటేష్ ముదిరాజ్ తన అనుచరులు తో కాంగ్రెస్ లో చేయడం బి ఆర్ ఎస్ కు భారీ శాఖగా చెప్పవచ్చు అని పెద్దలు అంచనా వేస్తున్నారు.

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పొన్నాల్‌కు చెందిన బీఆర్ఎస్ ఉద్యమకారుడు మ్యాడబో యిన వెంకటేష్ ముదిరాజ్ తన అనుచరులు 30 మందితో కలిసి గురువారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోడుప్పల్ మేయర్, మూడు జంటలపల్లి ఎన్నికల ఇంచార్జ్ తోటకూర అజయ్ యాదవ్ సమక్షంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ లో ఉద్యమకారులపై నిర్లక్ష్యం, గ్రూపు రాజకీయాల కారణంగా పార్టీ నుంచి బయటకు వచ్చామని తెలిపారు. త్వరలో మరికొందర్ని కాంగ్రెస్‌లో చేర్పించనున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని సంక్షేమ పాలనపై విశ్వాసం వ్యక్తం చేశారు. మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమర్ సింగ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సింలు యాదవ్, కొత్త కిషోర్ గౌడ్, కిరణ్, మూడుచింతలపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నెర్ర చేసిన హైడ్రా శామీర్ పేట లో ప్రహరీ గోడ కూల్చివేత...



శామీర్ పేట, జనవరి 22 (గరుడ వార్త) అక్రమ నిర్మాణా లపై ఉక్కు పాదం మోపుతూ హైడ్రా అధికారులు అక్రమ గోడను కూల్చివేశా రు. మండల కేంద్రం శామీర్ పేటలోని ఫ్రెండ్స్ కాలనీలో 20 ఫీట్ల రోడ్డుపై ప్రహరీ గోడను నిర్మించారు. కాలనీవాసుల ఫిర్యాదుతో విచారణ చేపట్టారు.

గురువారము ఉదయం హైడ్రా అధికారులు జేసీబీ యంత్రంతో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఇంకెన్ని ప్రాణాలు పోవాలో!

మెట్‌పల్లి: జిల్లాలో 63వ నంబరు జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. పలు చోట్ల మలుపులు, ఏటవాలు ఆకృతికి తోడు అజాగ్రత్త, అతివేగంతో వాహనాలు అదుపు తప్పి ప్రాణాలు పోతున్నాయి. ఈ మార్గంలో నాలుగు వరుసలుగా నిర్మించాలని నిర్ణయించగా పనులు ప్రారంభం కాకపోగా ప్రమాదాలు పరిపాటిగా మారాయి.

**విభాగిని లేక.. విస్తరణకు నోచుకోక**

నిజామాబాద్–జగదల్‌పూర్ మార్గంలో దాదాపు 25 ఏళ్ల కిందట అప్పటి అవసరాలకు అనుగుణంగా జాతీయ రహదారిని నిర్మించారు. ప్రస్తుతం వాహనాల సంఖ్య పెరగడంతో ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటోంది. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌ను కలిపే రోడ్డు కావడంతో సరకు రవాణా చేసే భారీ వాహనాలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తాయి. రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, జాతీయ రహదారి కావడంతో వేగం కొంత ఎక్కువగానే ఉంటోంది.

రహదారి మధ్యలో డివైడర్ లేక ఓవర్‌టేక్ చేసే సమయంలో వాహనాలు ఢీకొంటున్నాయి. చాలా చోట్ల మలుపులు, రోడ్డు వంపుగా ఉండటం,



కొన్ని చోట్ల ఏటవాలుగా ఉండటంతో వేగం పెరిగి అదుపు తప్పుతున్నాయి. గ్రామాలను అనుసంధానించే కూడళ్ల వద్ద వాహనాలు నేరుగా హైవేపైకి దూసుకురావడం ప్రమాదాలకు మరో కారణం.

**14 కిలోమీటర్లు.. 14 ప్రదేశాలు**

జాతీయ రహదారిపై మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారు 14 కిలోమీటర్ల పరిధిలో 14 వరకు ప్రమాదకర ప్రదేశాలున్నాయి. రాజేశ్వర్‌రావుపేట వరద కాలువ వంతెన, బండలింగాపూర్ క్రాస్ రోడ్డు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్డు, వెంకట్రావుపేట కల్వర్టు, బస్సుస్టేజ్, పెట్రోల్ బంక్ మలుపు, శక్తిబార్ నుంచి పోలీస్‌స్టేషన్, ఆరపేట శివాలయం మలుపు, చౌలమద్ది క్రాస్ రోడ్డు, చింతలపేట క్రాస్ రోడ్డు, మారుతినగర్, పెద్దాపూర్ క్యాంప్ క్రాస్ రోడ్డు, పెద్దగుండు శివారు ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

**మూడు నెలల్లో నలుగురు మృత్యువాత**

అక్టోబరులో మెట్‌పల్లి శివారు వెంకట్రావుపేట రోడ్డులో వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ద్విచక్రవాహనదారు మృతి చెందాడు.

అదే నెల 26న వెంకట్రావుపేట రోడ్డులో ద్విచక్రవాహనం, కారు ఢీకొని యువకుడు మృత్యువాత పడ్డాడు.

ఈ నెల 23న వెంకట్రావుపేట వద్ద కారు, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పింది.

27న మెట్‌పల్లి–కోరుట్ల మధ్య పెద్దగుండు వద్ద లారీ, కారు ఢీకొన్న ఘటనలో దంపతులు దుర్మరణం చెందారు.

**హెచ్చరిక బోర్డులేవీ!** ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రదేశాల్లో వేగ నియంత్రణకు రంబుల్ స్ట్రిప్స్, మలుపు, ఓవర్‌టేక్ చేయొద్దనే సూచికలు ఏర్పాటు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు బిగించాల్సిన అవసరముంది.

## గ'మ్మత్తు'.. యువత చిత్తు!

ఎల్లారెడ్డిపేట: యువత మత్తు పదార్థాలకు బానిస అవుతూ.. గ'మ్మత్తు'లో భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటోంది. పట్టుబడుతున్న వారిలో బాలలు మొదలుకొని 25 నుంచి 30 ఏళ్ల వయసున్న యువకులు ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

**చాపకింద నీరులా..** జిల్లాలో గంజాయి విక్రయాలు చాపకింద నీరులా సాగుతున్నాయి. బస్టాండ్లు, జనసమ్మర్ధ ప్రాంతాలు, కొన్ని పాఠశాలలు, కళాశాలలు, కొట్ల వద్ద అడ్డాలు వెలుస్తున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ ధనార్జనే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు గంజాయి విక్రయాలకు తెగబడుతున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. వాహనాలు, రైళ్లు, బస్సుల్లో రహస్య ప్రాంతాలకు తరలిస్తున్నారు. చిన్నమొత్తంలో తీసుకొచ్చి, పొట్లాల్లో ప్యాక్ చేస్తూ విక్రయాలకు తెరలేపుతున్నారు. వాట్సప్ ద్వారా సమాచారమిచ్చి దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఎల్లారెడ్డిపేటలోని పాఠశాలలో డిసెంబరు 24న విద్యార్థులు గంజాయి తాగుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఇద్దరు పారిపోగా ఒకరు చిక్కారు. హుక్కా పీల్చే పరికరం, పైపు లభ్యమయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. నవంబరు 17న ఎల్లారెడ్డిపేట మండలం దుమాల బ్రిడ్జి వద్ద గంజాయి అమ్మేందుకు వచ్చారనే సమాచారంతో ఎస్సై



రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలోని పోలీసులు గస్తీ నిర్వహించారు. 150 గ్రాముల గంజాయి స్వాధీనపరచుకున్నారు. ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ఆలయ కమాన్ వద్ద నవంబరు 10న పోలీసులకు ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారు. వారిని తనిఖీ చేయగా 105 గ్రాముల గంజాయి బయటపడింది. వెంటనే నిందితులను అరెస్ట్ చేశారు.

అక్టోబరు 5న ఎల్లారెడ్డిపేట ఎల్లమ్మ ఆలయం వద్ద పోలీసులు తనిఖీ చేశారు. ఇద్దరి వద్ద 160 గ్రాముల గంజాయిని స్వాధీనపరచుకొని, నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులకు చిక్కిన ఇద్దరిలో ఒకరు 25 సంవత్సరాలు, మరొకరు 27 సంవత్సరాల వయసు ఉన్నారు.

నిఘా తీవ్రతరం: సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎల్లారెడ్డిపేట

గంజాయి నిర్మూలనకు నిఘాను తీవ్రతరం చేశాం. వారానికి రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. అనుమానితులను యూరిన్ టెస్ట్ కిట్‌ల ద్వారా పరీక్షిస్తున్నాం. గంజాయి తాగినట్లు తేలితే కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచుతున్నాం. పాత నేరస్థులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం. వారి కదలికలను గమనిస్తున్నాం.

# సీఎండీకే 'షాక్'

హైదరాబాద్: విద్యుత్తు సంస్థలో కొందరు సిబ్బంది, అధికారుల అక్రమాలపై ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలకు విజిలెన్స్ విభాగం సిఫార్సు చేసింది. నివేదిక ఆధారంగా క్రమశిక్షణ చర్యలకు ఆదేశించి నెలలు గడుస్తోంది. అయినా చర్యలు తీసుకోకపోవడంపై ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఇటీవల ఓ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏఈ, పైస్థాయిలో సీఎండీకి తప్ప మధ్యలో ఎవరికీ బాధ్యతలు పట్టవా అంటూ అసహనం వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడటం, అనుమతి లేకున్నా, సరైన పత్రాలు లేకుండా విద్యుత్తు కనెక్షన్లు, మీటర్లు ఇవ్వడం, ఆక్యుపెన్సీ పత్రం లేకుండా బహుళ అంతస్తులకు కరెంట్ సరఫరా చేయడం వరకు కొందరు సిబ్బంది పలు అక్రమాలకు పాల్పడ్డారు. ప్రతి సర్కిల్‌లో ఓ అండ్ ఎం విభాగంపై ఫిర్యాదులు వచ్చాయి. ఏఈ, డీఈలను బాధ్యులను చేశారు.

**సర్కిళ్ల వారీగా ఆదేశాలు ఇలా..**

హైదరాబాద్ సౌత్ సర్కిల్‌లో చర్యలకు నవంబరు 28న ఎస్‌ఈని ఆదేశించారు. మరో కేసులో అక్టోబరు 10న చర్యలకు సిఫార్సు చేశారు. సంగారెడ్డి సర్కిల్‌లో విజిలెన్స్ విచారణ జరిపి సీఈ చర్యలు తీసుకోవాలని నవంబరు 15న సిఫార్సు చేసినా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఓసీ లేకుండా బహుళ అంతస్తుల భవనానికి మీటర్ల జారీలో బోయిన్




పల్లి ఆపరేషన్ ఏఈ, ఏడీఈ బోయిన్‌పల్లి ఐఎస్ఎస్ఈ ఏడీఈపై చర్యలకు మెట్రోజోన్ సీఈని ఆదేశించారు.

సైబర్‌సిటీ, రాజేంద్రనగర్ సర్కిళ్లలో బాలాజీనగర్ సెక్షన్ లైన్‌మెన్, కేపీహెచ్‌బీ సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్, గతంలో అల్లాపూర్ సెక్షన్‌లో పనిచేసిన ఏఈ, ప్రైవేటు మీటర్ రీడర్, ఇబ్రహీంబాగ్ లైన్‌మెన్‌పై చర్యలకు నవంబరు 6న ఆదేశాలు వెళ్లాయి.

హబ్సిగూడ సర్కిల్‌లో చర్యలకు మేడ్చల్ జోన్ సీఈని ఆదేశించారు. మరో కేసులో అల్విన్‌కాలనీ లైన్‌మెన్, పేట్‌బషీరాబాద్ లైన్‌మెన్‌పై చర్యలకు అక్టోబరు 30న ఆదేశించారు.

ఈ నెల 3న సరూర్‌నగర్ సర్కిల్‌లో చర్యలకు రంగారెడ్డి జోన్ సీఈని ఆదేశించారు. మేడ్చల్‌సర్కిల్‌లో కేటగిరీ–8 కింద కాకుండా కేటగిరీ 1, 2 కింద కనెక్షన్ల జారీ, డిస్కం ఆదాయానికి గండి కొట్టడంతో కూకట్‌పల్లి లైన్‌ఇన్‌స్పెక్టర్, ఏఈ, ఏడీఈ, బాచుపల్లి లైన్‌ఇన్‌స్పెక్టర్, ఏఏఈ, ఏడీఈ, మియాపూర్ ఏడీఈపై చర్యలకు ఆదేశించారు.

## జాతీయ వనం.. మురుగు కూపం

మన్సూరాబాద్: విశాలమైన పచ్చని వనంలో వన్యప్రాణులు స్వేచ్ఛగా ఉండే పరిస్థితి క్రమంగా తగ్గిపోతోంది. సమీప ప్రాంతాల మురుగు వెళ్లేందుకు సరైన డ్రైనేజీలైన్ లేకపోవడంతో మురుగు అడవిలోకి వస్తోంది. జాతీయ వనంలోని కొంత ప్రాంతం మురుగు కూపంగా మారిపోతోంది. మురుగు, వర్షపు నీరు అటవీప్రాంతంలోని చెరువులోకి చేరుతోంది. ఆ నీరు కొన్ని రకాల జంతువులకు ప్రాణాంతకంగా మారుతోంది. ఈ సమస్య 20 ఏళ్లుగా ఉన్నా.. ఈ ఏడాది అధిక వర్షాలతో మరింత ఇబ్బందికరంగా మారింది. సమస్యకు పరిష్కారం చూపించడంలో ఆటోనగర్, అటవీశాఖ, జీహెచ్ఎంసీ అధికారులు విఫలమవుతున్నాయి. అక్కడే కొంతమంది ట్యాంకర్లతో రసాయనాలు తీసుకొచ్చి వదిలేస్తున్నారు.

**చెట్లు ఎండిపోయి..:** మురుగు, వ్యర్థాలతో సుమారు 15 ఎకరాల అటవీ స్థలం నిండిపోయింది. మురుగు ఉన్న చోట చెట్లు ఎండిపోయాయి. వన్యప్రాణులకు జరిగే నష్టం వివరాలను అధికారులు బయటపెట్టడం లేదు. ఆటోనగర్ పారిశ్రామిక వాడలో మురుగు శుద్ధి కేంద్రం నిర్మించినా సమస్య పరిష్కారం కాలేదు. దాని సామర్థ్యం తక్కువగా ఉండటం, నిర్వహణ లోపంతో మురుగు అలాగే బహిరంగ ప్రదేశంలోకి వెళ్లిపోతోంది.

ఆటోనగర్ పారిశ్రామికవాడ నుంచి వరద కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాన్ని సౌత్ ఎండ్ పార్కు కాలనీ దాకా నిర్మించి వదిలేశారు. పనులు పూర్తి చేస్తే అడవిలోకి మురుగు వెళ్లకుండా నివారించవచ్చు.

మహావీర్ హరిణ వనస్థలి జాతీయ ఉద్యానవనం: 14.50కి.మీ విస్తీర్ణంలో ఉంది. విజయవాడ జాతీయ రహదారి పక్క నుంచి కుంట్లూర్, బండ్లగూడ, మన్సూరాబాద్, తట్టిఅన్నారం, మర్పల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో విస్తరించింది.

**వన్యప్రాణులు:** చుక్కల జింకలు: 1000, కృష్ణ జింకలు: 500, దుప్పులు, నెమళ్లు: లెక్కలు లేవు. కుందేళ్లు, పక్షులు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి.

**బెజవాడ సాయిప్రకాశ్, ఎఫ్ఆర్వో**

మురుగు వద్దకు జంతువులు రాకుండా కంచె ఏర్పాటు చేశాం. రసాయన ట్యాంకర్లు రాకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. ప్రహరీ పూర్తయితే మురుగు రాకుండా ఉంటుంది.

## ఆకాశహర్మ్యాల్లో.. అగ్నిని ఆర్పేదెలా?

హైదరాబాద్: బృహత్‌నగరంలో సూపర్ హైరైజ్ భవనాలు రాబోతున్నాయ్.. ప్రస్తుతం నగరంలోని అత్యధిక ఎత్తయిన భవనం కోకాపేట్‌లో(60 అంతస్తుల భవనం) ఉండగా త్వరలో ఘట్‌కేసర్‌లో 72 అంతస్తుల భవనం నిర్మించబోతున్నారు. ప్రొవిజినల్ ఎన్వోసీ కోసం దరఖాస్తు చేసుకోగా.. అనుమతులు జారీ చేసినట్టు అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్‌సింగ్‌మాన్ ఇటీవల వెల్లడించారు. దక్షిణాసియాలోనే ఇంత ఎత్తయిన భవనం లేదన్నారు. ఇలాంటి భవనాల్లో ప్రమాదాల సమయంలో మంటలార్పే అధునాతన పరికరాలు ఇకపై కొనుగోలు చేస్తామని, సాంకేతికతను వినియోగించుకుంటామని తెలిపారు.

850కి పైగా ఎత్తయిన భవనాలు.. ఎత్తయిన భవనాల విషయంలో ముంబయి తర్వాత రెండోస్థానంలో కొనసాగుతుండగా.. ప్రస్తుతం నగరంలో 850కి పైగా ఎత్తయిన భవనాలున్నాయి. అయితే మంటలు ఆర్పే బ్రాంటోస్కై లిఫ్ట్ వాహనాలు కేవలం 54 మీటర్ల ఎత్తు వరకు (18 అంతస్తులు) మాత్రమే సేవలందిస్తాయి. 72 అంతస్తుల వరకు (220 నుంచి 250 మీటర్ల ఎత్తు) సేవలందించే వాహనాలు, పరికరాలు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. 72 అంతస్తుల భవనానికి బయటి నుంచి మంటలార్పే వ్యవస్థ లేనందున పూర్తిగా లోపలి వ్యవస్థలపైనే ఆధారపడాల్సి ఉంటుంది. 2030 నాటికి 112 నుంచి 120 మీటర్ల ఎత్తున్న బ్రాంటో స్కై లిఫ్ట్, 150 మీటర్ల టర్న్‌టేబుల్ లాడర్, ఫైర్ ఫైటింగ్ డ్రోన్‌లు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో బరువు మోసేందుకు ఉపయోగపడే ఎక్సోస్కెలిటన్ సూట్‌లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. దేశంలో ఏ నగరంలోనూ 100 మీటర్ల పైన మంటలను బయటి నుంచి ఆర్పే వ్యవస్థ లేదు. లోపలున్న స్ప్రింక్లర్, రైజర్, ప్రెజరైజేషన్ వ్యవస్థలపైనే ఆధారపడాలి.

# పతుల స్థానంలో సతులు ఆశావహుల వ్యూహం



పరిగి : పురపాలక సంఘాల రిజర్వేషన్లు తేలడంతో ఆశావహుల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఇప్పటికే కొందరు వార్డుల బాట పట్టారు. ఏ వార్డయితే మేలని అంతర్మథనంలో పడ్డారు. ఓటర్లు తమకు అనువుగా ఉన్నారా లేదా అన్న వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియకు ముందు ఫలానా వార్డు రిజర్వేషన్ అనుకూలిస్తే తప్పకుండా పోటీ చేయాలని భావించారు. అవి కాస్తా మారిపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. తానొకటి తలస్తే దైవమొకటి తలచారని భావిస్తున్న వారు అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. కొన్నిచోట్ల పతుల స్థానం రాకపోయే సరికి సతులను నిలబెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**చేసిన అభివృద్ధి చెబుతూ**

గత రెండేళ్ల వ్యవధిలో తాము చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని అధికార కాంగ్రెస్? భావిస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, సన్నబియ్యం, రైతుభరోసా వంటి పథకాలతో పాటు పట్టణాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సమాయత్తమవుతోంది. వీటాన్ని దక్కించుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. పరిగిలో బీసీ మహిళ, వికారాబాద్?లో ఎస్సీ మహిళ, తాండూరు బీసీ జనరల్, కొడంగల్‌లో జనరల్ కేటగిరికి రిజర్వ్ చేశారు.

**మొదలైన అభ్యర్థుల వేట**

జిల్లాలో తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లు ఖరారు కావడంతో ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల వేట ప్రారంభమైంది. గెలుపు గుర్రాలపై నేతలు దృష్టి సారించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకుని అడుగు వేయాలని భావిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు పార్టీలో అభిప్రాయ సేకరణ ముఖ్యమని యోచిస్తున్నారు. అందరి అభిప్రాయం మేరకు అభ్యర్థిని ఎంపిక చేసుకుంటే ప్రత్యర్థులను ఢీకొట్టవచ్చని భావిస్తున్నారు. కొందరు నాయకులు వార్డుల వారీగా సమావేశాల్లో తలమునకలయ్యారు. మొత్తం 100 వార్డుల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 13, బీసీలకు 32, మహిళలకు 28, అన్? రిజర్వుడ్?కు 22 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 1,74,221 మంది ఓటర్లు ఉన్నారు.

**హామీలు అమలుకు నోచడంలేదని భారాస**

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచడంలేదని, స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కావడంలేదన్న అంశాలతో భారాస ముందుకు వెళ్లాలని వ్యూహరచన చేస్తోంది. రుణమాఫీ అందడంలేదని, రబీ వచ్చినా రైతుభరోసా ఊసే లేదని ప్రజలకు వివరించి, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది.

**రంగంలోకి భాజపా**

భాజపా సైతం ఈ ఎన్నికల్లో విజయావకాశాలపై అంచనాలు వేస్తోంది. స్థానిక ఎన్నికల్లో అక్కడక్కడా కొందరు అభ్యర్థులు విజయం సాధించడంతో పార్టీకి కొత్త ఊపిరి పోసినట్లుయింది. ప్రస్తుత ఎన్నికల్లోనూ పాగా వేయాలని క్షేత్రస్థాయిలో అడుగులు వేస్తోంది.

# అక్రమార్కులకు ఝలక్



హైదరాబాద్ మండలం గాజులరామారంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న అక్రమార్కులకు ప్రభుత్వం భారీ ఝలక్ ఇచ్చింది. ఆ భూములను ప్రభుత్వ శాఖలకు కేటాయించనున్నారు. మొత్తం 318 ఎకరాల భూములను యంగ్? ఇండియా సమీకృత గురుకుల పాఠశాల, సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, ఆర్టీసీ, రవాణా, పోలీస్ శాఖలకు ఇవ్వనున్నారు.

నిరుపయోగంగా ఉన్నాయంటూ తాఖీదులిచ్చి..

గాజులరామారంలోని సర్వేనంబర్? 307 నుంచి 348 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నలభై ఏళ్ల క్రితం వివిధ శాఖలు, విభాగాలకు 900 ఎకరాలకుపైగా భూములు కేటాయించింది. కొన్ని ప్రభుత్వ శాఖలు కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాయి. సర్వే నంబర్? 307లో ఏపీఎస్?ఎఫ్?సీ, హౌసింగ్?బోర్డుకు చెందిన భూముల్లో ఎలాంటి కార్యకలాపాలు ప్రారంభం కాలేదు. దీంతో ఖాళీగా, నిరుపయోగంగా భూములను ఉంచారంటూ మేడ్చల్? కలెక్టర్? మనుచౌదరి తాఖీదులిచ్చారు. వారు సమాధానాలు పంపకపోవడంతో చట్ట ప్రకారం భూములను స్వాధీనం చేసుకుంటున్నామంటూ లేఖలు పంపించారు. అభ్యంతరాలు రాకపోవడంతో మొత్తం 318 ఎకరాల భూములను ప్రభుత్వ భూములుగా నోటిఫై చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

**దశాబ్దాలుగా ఆక్రమణలు**

గాజులరామారంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వం ఏపీఎస్?ఎఫ్?సీ, ఏపీఐఐసీ, హౌసింగ్?బోర్డు, హెచ్?ఎండీ విభాగాలకు వందల ఎకరాల్లో భూములు కేటాయించింది. అప్పట్లో కుత్బుల్లాపూర్? పరిసర ప్రాంతాల్లో జనసంచారం లేకపోవడంతో ఆయా సంస్థలు, విభాగాల అధికారులు భూములను ఖాళీగా వదిలేశారు. ఔటర్? రింగ్?రోడ్డు, ఐటీ కారిడార్, స్థిరాస్తి వెంచర్లు రావడంతో ఈ భూములపై ఆక్రమార్కుల కన్ను పడింది. పది, పదిహేనేళ్ల నుంచి స్థానిక నాయకులు అక్రమణలకు పాల్పడుతున్నారు. 60, 80 గజాల్లో ఇల్లు నిర్మించి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ విక్రయిస్తున్నారు.

**కిందిస్థాయి అధికారుల సహకారం**

మూడున్నరేళ్లలో రూ.4500 కోట్ల విలువైన 103 ఎకరాల భూములు ఆక్రమించేశారు. సింగిల్‌బెడ్?రూమ్ ఇల్లు నిర్మించి విక్రయిస్తున్నారు. అధికారుల అండతో కరెంటు మీటర్లు, నల్లా కనెక్షన్లూ ఉండటంతో కొందరు అప్పులు చేసి మరీ కొంటున్నారు.


# కిస్తీ కా సవాల్?

హైదరాబాద్: విభజన పర్వం జీహెచ్?ఎంసీపై ఆర్థిక భారాన్ని మోపుతోంది. ఊహించని విధంగా అప్పుల భారమంతా బల్దియాపైనే పడుతోంది. జీహెచ్ఎంసీ ఆస్తులు, అప్పుల పంపకాల గురించి ఇటీవల బ్యాంకు అధికారులతో బల్దియా సంప్రదింపులు జరపగా ఏ పేరుతో రుణం మంజూరైందో ఆ పేరుతో కొనసాగే కార్పొరేషనే అప్పులు కట్టాలని బ్యాంకు అధికారులు స్పష్టం చేయడం గమనార్హం. మరోవైపు కొత్తగా ఏర్పాటు కానున్న జీహెచ్?ఎంసీ పరిధిలోని నామమాత్రపు ఆదాయ వనరులు గ్రేటర్?ను భయపెడుతున్నాయి. ఆర్థిక స్తోమతపై జీహెచ్?ఎంసీ కాపాడుకుంటోన్న 'ఎఎ' రేటింగ్? పడిపోయే అవకాశమూ ఉందని నిపుణుల అంచనా.

**రికార్డు స్థాయి రేటింగ్?**

దేశంలో ఏ మహా నగరపాలక సంస్థకూ లేనివిధంగా జీహెచ్?ఎంసీ కొన్నేళ్లుగా 'ఎఎ' రేటింగ్? సాధిస్తోంది. ఆదాయం, ఖర్చుల దృష్ట్యా ఏటికేడు పురోగతి ఉండటం, రుణాలను సకాలంలో చెల్లిస్తుండటం వంటి కారణాలతో జీహెచ్?ఎంసీకి ఈ ఘనత దక్కుతోంది.

జీహెచ్?ఎంసీ ప్రస్తుత స్వరూపం ఫిబ్రవరి 11న మారిపోయే అవకాశం ఉంది. 3 మహానగరపాలక సంస్థలుగా ఏర్పాటవనుంది. 150 డివిజన్లతో కూడిన పాత జీహెచ్?ఎంసీకి.. నిర్మాణ అనుమతుల రూపంలో ఏటా రూ.1,200 కోట్ల ఆదాయం వచ్చేది. అందులో 60 శాతం రుసుము శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి జోన్లదే. శివారు పట్టణ స్థానిక సంస్థలతో జీహెచ్?ఎంసీని 300 డివిజన్లకు విస్తరించాక.. మొత్తం పరిధిని 3 గ్రేటర్? కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించింది. కొత్తగా శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్? జోన్లతో సైబరాబాద్ మహానగరపాలక సంస్థ.. ఎల్బీనగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్లతో మల్కాజిగిరి మహానగరపాలక సంస్థలు ఏర్పాటవుతుండగా ప్రస్తుత జీహెచ్ఎంసీలో ఖైరతాబాద్, సికింద్రాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్‌జోన్లు ఉంటాయి. పన్ను, నిర్మాణ అనుమతి రుసుము వసూళ్లు కొత్తగా ఏర్పాటయ్యే గ్రేటర్? సైబరాబాద్? కార్పొరేషన్?కు 60 శాతం మేర తరలిపోనున్నాయని, గ్రేటర్? మల్కాజిగిరి, గ్రేటర్? హైదరాబాద్? పరిధిలో నామమాత్రమని




అధికారుల అంచనా.

గతంలో జీహెచ్?ఎంసీ వార్షిక ఆదాయం రూ.5 వేల కోట్లు. అందువల్లే బ్యాంకులు జీహెచ్?ఎంసీకి రూ.7 వేల కోట్ల మేర అప్పులు ఇచ్చాయి. అలా ఇప్పటికి బల్దియాకు రూ.4,876.76 కోట్ల అప్పుల భారం ఉంది. ప్రతినెలా సుమారు రూ.120 కోట్ల కిస్తీ బ్యాంకుకు కడుతోంది. విభజనతో జీహెచ్?ఎంసీ ఆదాయం అంచనాలు 30–40 శాతానికి తగ్గనుంది. ఈ నేపథ్యంలో నెలవారీ కిస్తీలను సమయానికి చెల్లించడం, ఉద్యోగుల జీతాల చెల్లింపు జీహెచ్ఎంసీకి భారం కానుంది.

**హెచ్ఎండీఏకే నిర్మాణ అనుమతులు..?**

జీహెచ్ఎంసీలో విలీనమైన శివారు ప్రాంతాల్లో నిర్మాణ అనుమతుల జారీ అధికారాన్ని యథాతథంగా కొనసాగించాలని సర్కారు భావిస్తోంది. గరిష్ఠంగా 10 అంతస్తుల భవనాలకు అనుమతి ఇచ్చే అధికారాన్ని జీహెచ్?ఎంసీకి కల్పించాలని చర్చలు జరుపుతోంది. నిర్మాణ అనుమతుల ద్వారా హెచ్?ఎండీఏ పొందే ఆదాయం నుంచి కొంత మొత్తం జీహెచ్?ఎంసీ, జలమండలి ఖాతాలకు బదిలీ చేయాలనుకుంటోంది.

# కాలువల్లో సాగునీరెలా పారేది!

సారంగాపూర్ : ఉపాధిహామీ పథకంలో ఒక్క సారంగాపూర్ మండలంలోనే సాగునీటి కాలువల పూడికతీతతో 3 వేల మంది కూలీలకు పని దొరికేది. కనీసం 10 గ్రామాల్లో చెరువుల పూడికతీత పనులు చేపడితే 20 వేల మందికి కూలీ దొరికేది. ఈ రెండు పనులతో ఒక్క మండలంలోనే ఏటా రూ.1.5 కోట్ల వరకు వేతన రూపంలో కూలీలకు చెల్లించేవారు.

**శాశ్వత పనులకే ప్రాధాన్యం**

కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును 'వీబీ జీ రామ్ జీ(వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ అజీవికా మిషన్ (గ్రామీణ్)'గా మార్చింది. దీంతో పాటు పథకంలో సమూల మార్పులు తీసుకొచ్చారు. ఉపాధిహామీలో ఏడాది కాలంగా కాలువల్లో పూడికతీత, కందకాల తవ్వకం, చెరువుల పూడికతీత తదితర పనులను నిలిపేశారు. నూతన చట్టంలో జల భద్రత, మౌలిక వసతుల కల్పన, జీవనోపాధి సృష్టి, వాతావరణ మార్పులను తట్టుకొని నిలిచే పనులకు ప్రాధాన్యమివ్వనున్నారు. జగిత్యాల జిల్లా పూర్తిగా ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతం కావడంతో ఏటా ఉపాధిహామీలో కాలువల్లో పూడికతీత పనులు పెద్ద ఎత్తున జరుగుతుండేవి.

జిల్లావ్యాప్తంగా దాదాపు 87 కిలోమీటర్ల మేర కాకతీయ కాలువ, డీ–29 నుంచి డీ–83 డిస్ట్రిబ్యూటరు కాలువలు 232 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. అలాగే 137 మైనర్ కాలువలు 468 కిలోమీటర్లు,



126 సబ్ మైనర్ కాలువలు 280 కిలోమీటర్ల పొడవున్నాయి. వీటితో పాటు గ్రామాల్లో పంట పొలాలకు అదనంగా ఫీడర్ కాలువలుంటాయి. ఏటా ఉపాధిహామీలో కూలీలతో వీటిలో పూడికతీత పనులు చేపట్టేవారు. పదేళ్లుగా ఎస్సారెస్పీ కాలువల నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. కొత్త చట్టంలో పూడికతీత పనులు లేకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లనుంది.

**కొత్త కార్డులిస్తేనే ప్రయోజనం**

ఇప్పటివరకు ఏటా 100 పని దినాలుండగా 125 రోజులకు పెంచారు. కాగా వ్యవసాయ సీజన్‌లో పనులు నిలిపేయనుండటంతో ఏడాదికి లక్ష్యం చేరుకోవడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రెండేళ్లుగా కొత్త జాబ్ కార్డుల మంజూరు లేకపోవడంతో కుటుంబాలు విడిపోయినప్పటికీ 100 రోజులే పని కల్పిస్తుండటంతో సరిపోవడం లేదు. పెంచిన పని దినాలతో ఉమ్మడి జిల్లాలోని 4,58,397 మంది క్రియాశీల కూలీలకు ప్రయోజనకరంగా మారినా కొత్త జాబ్‌కార్డులు జారీ చేస్తేనే ప్రయోజనం చేకూరనుంది. వేసవిలో కొలతల్లో సడలింపు, ఫిబ్రవరి నుంచి జూన్ వరకు అదనపు భత్యం చెల్లింపు అమలు చేసేవారు. నాలుగైదేళ్లుగా అమలుకు నోచుకోవడం లేదు. కొత్త చట్టంలోనైనా లోటుపాట్లు సవరిస్తే కూలీకు మేలు చేకూరనుంది.

## ఉపాధి వల.. విదేశాల్లో విలవిల

జగిత్యాల : సామాజిక మాధ్యమాల్లో ఉద్యోగ ప్రకటనలు చూసి నిరుద్యోగులు మోసపోతున్నారు. ఏజెంట్ల మాటలు నమ్మి కటకటాలపాలవుతున్నారు. ఇటీవలి కాలంలో జిల్లాలో వరుస ఘటనలు పరిస్థితికి అద్దం పడుతున్నాయి. జిల్లాకు చెందిన కొందరు అనధికార ఏజెంట్లు యూరప్ దేశాల్లో అధిక వేతనాల ఆశ చూపి యువత నుంచి రూ.5 నుంచి 8 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. అనంతరం సందర్శక వీసాలతో థాయ్‌లాండ్ పంపుతున్నారు. అక్కడికి వెళ్లాక సైబర్ ముఠాలకు అప్పగిస్తున్నారు. ఇటీవల ముగ్గురు యువకులు ఇలాగే మోసపోయారు. మయన్మార్‌లో



చిక్కుకుపోయిన తెలుగు రాష్ట్రాలకు చెందిన 74 మందిని దాదాపు నెల రోజుల కిందట ఆర్మీ సహకారంతో స్వదేశానికి తీసుకొచ్చారు. అందులో జిల్లాకు చెందిన ముగ్గురు బాధితులున్నారు.

ఈ ఏడాది జనవరిలో మయన్మార్, కంబోడియాల్లో సైబర్ స్థావరాలపై దాడులు జరిపిన పోలీసులు సుమారు 530 మందిని పట్టుకున్నారు. అందులో 26 మంది తెలుగు రాష్ట్రాలకు చెందినవారే.

గత మార్చిలో జిల్లాకు చెందిన అయిదుగురు యువకులను సందర్శక వీసాపై థాయ్‌లాండ్ పంపించారు. అక్కడి నుంచి కంబోడియాకు తరలించి సైబర్ నేరాలకు పాల్పడేలా ఒత్తిడి చేయడంతో బాధితులు తప్పించుకొని వచ్చారు. ఈ కేసులో జిల్లాకు చెందిన ఇద్దరు ఏజెంట్లు అరెస్టయ్యారు.

**మూడు దేశాల్లో నేరాలు**

థాయ్‌లాండ్ నుంచి లావోస్, మయన్మార్, కంబోడియా దేశాల్లోని సైబర్ స్థావరాలకు వలసజీవులను పంపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో పలుమార్లు దాడులు నిర్వహించి బాధితులను విడిపించారు. సైబర్ నేరాలు చేయడానికి ఒప్పుకోకుంటే కఠినంగా శిక్షిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. థాయ్‌లాండ్ వరకు సందర్శక వీసాలపై తీసుకెళ్లి అనధికారికంగా సైబర్ స్థావరాలకు తరలించి ఓ ప్రాంతంలో భారీ బందోబస్తు మధ్య సైబర్ నేరాలు చేయిస్తున్నారని ఇటీవల వచ్చిన బాధితులు తెలిపారు.

**పోలీసుల అవగాహన**

సైబర్ మోసాలపై ఎస్పీ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు కళా బృందాలు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాయి. ప్రభుత్వ టామ్‌కామ్ లేదా గుర్తింపు పొందిన ఏజెన్సీల ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని, అధిక వేతనంపై ఆశతో సైబర్ ముఠాలకు చిక్కొద్దని సూచిస్తున్నాయి.

**లైసెన్సుడ్ ఏజెంట్లనే సంప్రదించాలి**

ఆన్‌లైన్‌లో వచ్చే ఉద్యోగ ప్రకటనలను నమ్మొద్దు. గత వారం ఇలాంటి మోసాన్ని బయటపెట్టి నిందితుడిని అరెస్టు చేశాం. నకిలీ ఏజెంట్లు మాయమాటలతో మోసగిస్తున్నారు. మొదట ఏజెంట్లుగా చెప్పుకొనే వారికి లైసెన్స్ ఉందో? లేదో? తెలుసుకోవాలి. గతంలో ఎంత మందికి ఉద్యోగాలిప్పించారో ఆరా తీయాలి. ఒకటికి రెండు సార్లు పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలి. బాధితులు ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం. రఘుచందర్, జగిత్యాల డీఎస్పీ

# వ్యాపార విస్తరణకు చేయూత

పరిగి : వీధి విక్రయదారులకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ నిధి యోజన పథకాన్ని అమలు చేస్తోంది. అధిక వడ్డీల భారం నుంచి వీరిని గట్టెక్కించి స్వశక్తితో నిలదొక్కుకునేలా చేయడం దీని ఉద్దేశం. ఈ క్రమంలోనే మూడు విడతలుగా వీధి వ్యాపారులను గుర్తించి ఆర్థిక సాయం అందజేస్తోంది. వాయిదాలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్న వారిని ప్రోత్సహించేందుకు రాయితీ సదుపాయాన్ని కల్పిస్తోంది. దీన్ని కొందరు చక్కగా వినియోగించుకుంటూ వ్యాపారాన్ని విస్తరించుకు ంటున్నారు. తద్వారా వారి కుటుంబాలకు చేదోడుగా నిలుస్తున్నారు. నాలుగు పురపాలికల్లో 7,887 మంది వీధి వ్యాపారులను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు వారికి సుమారు రూ.2.76 కోట్లు రుణంగా అందించారు. కొత్తగా క్రెడిట్‌కార్డులు అందించేందుకు కసరత్తు చేస్తున్నారు.

**నాలుగో విడతలో ఇలా..**

ఇప్పటివరకు ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ నిధి యోజన పథకాన్ని పట్టణ ప్రాంతాల్లోనే అమల్లో ఉంది. ఎంపిక చేసిన వీధి వ్యాపారులకు తొలి విడతలో రూ.10వేల చొప్పున 7,887 మందికి, రెండో విడతలో 4,875 మందికి రూ.20వేల చొప్పున, మూడో విడతలో 2,070 మంది వ్యాపారులకు రూ.50వేల చొప్పున రుణ సదుపాయం కల్పించారు. నాలుగో విడతలో వికారాబాద్ పురపాలికలో 793



మందికి, తాండూరులో 840, పరిగిలో 250, కొడంగల్‌లో 280 మందికి క్రెడిట్ కార్డులు అందించనున్నారు. గతంలో రుణం తీసుకొని క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించినవారే నాలుగో విడతకు అర్హులుగా నిర్ధారించారు.

**పరిమితి రూ.30 వేలు..**

నిరుపేద కుటుంబాల్లోనూ ఆర్థిక అక్షరాస్యతను తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే క్రెడిట్ కార్డులను అందించేందుకు క్షేత్రస్థాయిలో సర్వే ముమ్మరం చేశారు. వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఒక్కో క్రెడిట్ కార్డుపై రూ.10వేల నుంచి గరిష్ఠంగా రూ.30వేల దాకా పరిమితి ఉంటుందని అధికారులు తెలిపారు.వచ్చే ఏడాది మార్చికల్లా లక్ష్యం పూర్తి చేస్తాం..: రవికుమార్, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మానిర్దేశిత లక్ష్యాన్ని వచ్చే ఏడాది మార్చికల్లా పూర్తి చేయాలని పక్కా ప్రణాళికతో ముందుకెళు తున్నాం. వ్యాపారంతో ఎప్పటికప్పుడు వచ్చిన డబ్బులు చాలా వరకు ఖర్చు చేస్తున్నారు. పొదుపు అలవాట్లతో ఆర్థిక క్రమశిక్షణ అలవడు తుంది. ఆ దిశగా వారిని ప్రోత్సహిస్తున్నాం.

# జీరో దందా.. తలో వంద..!

నల్గొండ : ఉమ్మడి నల్గొండ జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు కంకర, ఇసుక నిల్వలను తీసుకెళ్లే వాహన చోదకుల అతివేగానికి అంతే లేకుండా పోయింది. మూడు జిల్లాల్లోని క్వారీలు, రీచ్‌ల్లో భూగర్భ గనులు, రెవెన్యూ అధికారుల అనుమతుల ప్రకారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సజావుగా సాగుతున్నా.. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు అనధికారికంగా నిర్వహించే అక్రమ రవాణా వల్లే రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయి.

**రాజకీయ అండ**

నల్గొండ జిల్లాలో రావులబండ(దోమలపల్లి), నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు, దేవరకొండ, కొండమల్లేపల్లి, గాజీనగర్, పోలేపల్లి, దామరచర్ల, తిప్పర్తి, పెద్ద సూరారం, కనగల్, ఇనుపాముల, బొల్లేపల్లి, పోతినేనిపల్లి, ఇండ్లూరు, వేలాల ప్రాంతాల్లో యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తుండటతో రహదారులు దెబ్బతింటున్నాయి. రహదారి పనులకు ఉచితంగా 'జీరో' బిల్లు ఇచ్చేలా ఆయా క్రషర్ల యజమానులకు గనులు, ఆర్అండ్‌బీ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో భారీగా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి.యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం, పోచంపల్లి, బీబీనగర్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా కంకర తవ్వకాలు జరుగుతున్నాయి.

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రెండు, గరిడేపల్లి మండలంలో ఆరు కంకర మిల్లులున్నాయి. అప్పన్నపేట, హుజూర్‌నగర్–కోదాడ రోడ్ మధ్యలో ఉన్న కంకర మిల్లుల నుంచి వచ్చే పొగతో స్థానికులు, రవాణా వల్ల వెలువడే దుమ్ముతో వాహనదారులు ఇబ్బందులు



పడుతున్నారు.జీరో దందాను ఆసరాగా చేసుకుని క్రషర్ల నిర్వాహకులు ఒక బిల్లు చీటీతో దొంగ వేబిల్లులు సృష్టించి రెండు, మూడు లారీలను అక్రమంగా తరలిస్తున్నారు. దీనికి అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు సమయాన్ని ఎంచుకుంటున్నారు. అన్ని విభాగాల అధికారులకు, సిబ్బందికి 'నాలుగు రాళ్లు' వెనకేసుకునేలా చేస్తుండటంతో వారూ కూడా చూసీచూడనట్లు ఉంటున్నారనే ఆరోపణలున్నాయి.

జాతీయ, రాష్ట్ర రహదారులపై ఒకే నంబరు ప్లేట్లతో నాలుగైదు వాహనాలు ఉంటున్నాయి. బిహార్, ఒడిశాకి చెందిన వారిని డ్రైవర్లుగా నియమించడంతో వారు ఇష్టారీతిన నడిపిస్తున్నారు.

టిప్పరు, లారీలో గరిష్ఠంగా 30 టన్నుల కంకర నింపాలి. కానీ యజమానులు 70 టన్నుల వరకు నింపేస్తున్నారు. దీంతో వాహనాలు వంగి ప్రయాణించి.. వేగంపై పట్టు తప్పుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా భూగర్భ గనులశాఖాధికారి జాకబ్ సామ్యూల్‌తో ప్రస్తావించగా.. తనిఖీలు చేపట్టి అక్రమాలకు పాల్పడ్డ క్రషర్ యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# కొత్త చట్టం.. గిగ్‌వర్కర్లకు ఛత్రం



హైదరాబాద్: మహానగరంలోని సుమారు మూడు లక్షలమందికిపైగా గిగ్‌వర్కర్లకు కొత్త చట్టంతో ప్రయోజనం కలగనుంది. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణ గిగ్‌వర్కర్ల (రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం) చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ తీసుకువచ్చింది. సామాజిక భద్రత, ఉద్యోగభద్రత సహా వివిధ అంశాలను ప్రభుత్వం చట్టంలో నిర్దేశించి ంది. చట్టం అమలుకు శ్రీకారం చుట్టాలని గిగ్‌వర్కర్లు కోరుతున్నారు.

**ప్రధాన అంశాలివే..**

సంక్షేమ నిధి: సంస్థల లావాదేవీల్లో ఒక శాతం నుంచి రెండు శాతం మొత్తాన్ని సంక్షేమ నిధికి జమచేయాలి. ఈ నిధి ద్వారా గిగ్ వర్కర్లకు బీమా, పింఛను, ఇతర ప్రయోజనాలు కల్పిస్తారు. సామాజిక భద్రత పథకాలను అమలు చేస్తారు.

ఉద్యోగ భద్రత: గిగ్ వర్కర్లను విధుల నుంచి కారణం లేకుండా లేదా అకస్మాత్తుగా తొలగించడానికి వీలులేదు. తొలగింపునకు ఏడు రోజుల ముందస్తు నోటీసు ఇవ్వడం తప్పనిసరి.

గుర్తింపు సంఖ్య: ప్రభుత్వం ప్రతి గిగ్? వర్కర్?కు ప్రత్యేకంగా గుర్తింపు సంఖ్య ఇస్తుంది. గిగ్‌వర్కర్లు తరచూ సంస్థలు లేదా ఫ్లాట్?ఫాంలు మారుతుంటారు. ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో వారు ఏ సంస్థలో ఉన్నా ప్రయోజనాలు అందుతాయి.

ప్రత్యేక బోర్డు: గిగ్ వర్కర్ల సంక్షేమానికి, సమస్యలను పరిష్కరించేం దుకు 20 మంది సభ్యులతో ప్రత్యేకంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటవుతుంది. ఈ బోర్డులో గిగ్ వర్కర్లకు ప్రాతినిధ్యం ఉంటుంది.

పని కేటాయింపులో పారదర్శకత: గిగ్ వర్కర్లకు పని కల్పించడంలో వివక్షకు తావుండదు. వేతనం, కమీషన్లలో స్పష్టత: సంస్థలు లేదా ఫ్లాట్‌ఫాంలు గిగ్‌వర్కర్లకు చెల్లించే వేతనాలు, కమీషన్లలో విధానం ఉ ండటంతో పాటు స్పష్టత ఉండాలి.

# అంతుచిక్కని అక్రమ తవ్వకాలు



సిరిసిల్ల: మైనింగ్ మాఫియా అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. జిల్లాలో కంకర, గ్రానైట్, మట్టి తవ్వకాలపై నిబంధనలు కఠినతరం చేశారు. అనుమతులు పొందిన క్వారీలకు ఆరేళ్ల క్రితం డీజీపీఎస్? (డిఫెరెన్షి యల్? గ్లోబల్? పొజిషనింగ్? సిస్టం) సర్వేచేసి హద్దులు గుర్తించారు. ఇవి మీరుతున్నవారికి పెనాల్టీలు విధిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. అక్రమ మట్టి తవ్వకాలపై అధికారులకు అంతుచిక్కడం లేదు.

**గుట్టలను తొలచి..**

జిల్లాలోని అగ్రహారం, తెట్టెకుంట, చంద్రగిరి గుట్టల్లో మట్టి అక్రమ తవ్వకాలపై ఈ నెల 4న మినీలో 'అగ్రహారంలో మట్టిని తినే అనకొండలు' శీర్షికన ప్రచురితమైన కథనంపై గనులశాఖ ఏడీ క్రాంతి, ఆర్ఐలతో కలిసి పరిశీలనకు వెళ్లారు. పలు ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు జరిగిన తీరు చూసి వారు అవాక్కయ్యారు. మట్టిని తవ్వే యంత్రాలు.. తరలించే వాహనాలేవీ లేకపోవడంతో వెనుదిరిగి వచ్చారు. ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న పనులకు అవసరమైన మట్టిని కొద్దిమొత్తంలో అనుమతులు ఇస్తుండగా.. ఇదే అదనుగా అక్రమార్కులు గుట్టలనే తొలిచేస్తున్నారు. వేల క్యూబిక్? మీటర్ల మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

**వేధిస్తున్న సిబ్బంది కొరత**జిల్లాలో అక్రమ మట్టి తవ్వకాలపై వస్తున్న ఫిర్యాదులు గనులశాఖకు తలనొప్పిగా మారాయి. దీంతో జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు అవసరాలకు అవసరమైన మట్టిని తవ్వేందుకు ఉ న్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. దానిపై జిల్లా వ్యాప్తంగా రెవెన్యూశాఖ స్థలాలను పరిశీలించాలి. మట్టి తవ్వకాలకు అనువైన స్థలాలపై ఎన్?వోసీ ఇవ్వాల్సి ఉంది. రెండేళ్లుగా గనులశాఖ ప్రతిపాదన ముందుకు కదలడం లేదు. రెవెన్యూ శాఖలో సిబ్బంది కొరత, సర్వేయర్లు లేకపోవడం తదితర కారణాలతో వాయిదాలు వేస్తూ వస్తున్నారు. అనుమతులు లభిస్తే క్వారీ నిర్వాహకులు ప్రభుత్వానికి హెక్టారుకు రూ.5 లక్షలు చెల్లించాలి. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు అవసరాలు వేటికైనా టన్ను చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. మట్టి తవ్వకాలతో గనులశాఖకు సీనరేజీ రూపంలో డబ్బులు జమవుతాయి.

# వృథా నీటికి 'చెక్'డ్యాం



జగిత్యాల : ఏడాదికి సగటున జిల్లాలో 965 మిల్లీమీటర్ల వర్షం కురుస్తుంది. ఈ క్రమంలో శ్రీరామసాగర్ ప్రాజెక్టు నీటిని ఆయకట్టుకు, చెరువుల్లోకి తరలించడం, వరదకాలువ నుంచి వాగుల్లోకి వదలడం, గోదావరి నుంచి ఎత్తిపోతలు, ఎల్లంపల్లి నీటి తరలింపుతో మిగులు వృథా జలాలు గోదావరిలోకి వెళ్తాయి. ఈ నేపథ్యంలో వృథా నీటిని ఒడిసిపట్టేలా వాగులపై చెక్?డ్యాం(ఆనకట్ట)ల నిర్మాణాన్ని చేపట్టారు. జిల్లాలోని 5 సెగ్మెంట్ల పరిధిలో 75 ఆనకట్టలు నిర్మించవచ్చని గుర్తించగా.. ఇందులో 35 చెక్?డ్యాం పనులు చేపట్టారు. ఇప్పటివరకు 34 పూర్తికాగా రూ.1.50 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. మరో చెక్?డ్యాంను రూ.50 లక్షలతో నిర్మించాల్సి ఉంది.

**మోటార్లద్వారా మళ్లించుకునేలా..**

నిర్మాణం పూర్తయిన చెక్‌డ్యాంలతో 3 టీఎంసీల నీటి నిల్వ సాధ్యపడి 2,605 ఎకరాలకు నీరందుతుంది. వాగుల అంతర్భాగంలోనే చెక్?డ్యాంలను నిర్మించడంతో.. నీరు కరకట్టల లోపలనే నిలువుండి ముంపు, భూసేకరణవంటి సమస్యలు ఏర్పడలేదు. జిల్లాలోని ఆయకట్టు, ఆయకట్టేతర ప్రాంతాల్లో చెక్?డ్యాంలను నిర్మిస్తుండగా.. వాగుల్లో పారేనీటికి అడ్డుకట్ట కట్టడంతో చాలావరకు నీరు వెనక్కి నిలువుండి వాగులకు ఇరువైపులా భూగర్భ జలమట్టం సాధారణ స్థాయిలో కొనసాగుతుంది. దీంతో భూగర్భ జలాలను, ఆనకట్టల్లోని నీటిని రైతులు మోటార్లద్వారా పంటలకు మళ్లించుకోవచ్చు.

**రూ. 86 కోట్లతో...**

ఆనకట్టలకు ఇరువైపులా గ్రావిటీ కాలువలద్వారా రైతుల పొలాలకు నీటిని మళ్లించనున్నారు. ప్రతి ఆనకట్టలోనూ అయిదారు మీటర్ల ఎత్తువరకు నీరు నిలిచి చేపల పెంపకానికి అవకాశం ఏర్పడింది. గత వానాకాలంలో భారీ వర్షాలతో కొన్ని చెక్‌డ్యాంల కరకట్టలు కొట్టుకుపోవడం, కట్టలకు గండ్లుపడటం సంభవించాయి. ఈ నేపథ్యంలో చెక్?డ్యాంల మరమ్మతులు, గ్రావిటీ కాలువలు తదితరాలకు రూ.15 కోట్లు.. గుర్తించిన మరో 40 చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.86 కోట్లను విడుదలచేసి వేసవి వరకు పనులను పూర్తిచేస్తే పరిసర ప్రాంతాల ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు దరిచేరుతాయి.

జిల్లాలో నాబార్డుద్వారా చేపట్టినవి: 26
పనులు పూర్తయినవి: 25
పురోగతిలో ఉన్నవి: 1
ఖర్చు చేసిన నిధులు: రూ. 58.85 కోట్లు
రాష్ట్ర బడ్జెట్? ద్వారా చేపట్టినవి: 9
పనులు పూర్తయినవి: 9
ఖర్చు చేసిన నిధులు: రూ. 32.79 కోట్లు

# ఆధునిక హంగులు.. తీరనున్న అవస్థలు

ఎల్లారెడ్డిపేట: స్వయం సహాయక సంఘాల సభ్యులకు సెర్ప్? తరచూ అవగాహన సదస్సులు, శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా అరకొర వసతులతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వం సీఎంటీసీ (కమ్యూనిటీ మండల్? లెవల్? ట్రైనింగ్? సెంటర్?)లను ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఎనిమిది సీఎంటీసీలకు అనుమతి లభించింది. ఒక్కో దానికి రూ.8.50 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది.

మహిళా సంఘాలకు జరిగే శిక్షణ తరగతులివీ మహిళల జీవనోపాధులు, సంఘాల బలోపేతం, సామాజిక అంశాలు (ఆరోగ్యం, పోషణ), లింగ వివక్షత తదితర అంశాలపై మహిళా సంఘాల సభ్యులకు శిక్షణను ఇస్తుంటారు. వీటితోపాటు ప్రభుత్వ రుణాలు– సద్వినియోగం, రికార్డుల నిర్వహణ, ఆర్థిక లావాదేవీల లెక్కలు, డిజిటల్? చెల్లింపులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తుంటారు. మహిళల భద్రత తదితర అంశాలపై శిక్షణ అందిస్తూ అతివలు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్న మండల సమాఖ్య భవనాల్లోని సమావేశ వేదికలు ఆధునిక హంగులతో నూతన సొబుగులను సంతరించుకోనున్నాయి.

ఎంపికైన మండలాలు.. ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట (రాజన్న సిరిసిల్ల), తిమ్మాపూర్, హుజూరాబాద్? (కరీంనగర్?), కోరుట్ల, రాయికల్? (జగిత్యాల), సుల్తానాబాద్, కమాన్?పూర్? (పెద్దపల్లి).ఎన్ఆర్ఎల్ఎం నిధులతో..మండల సమాఖ్య భవనాల్లోని సమావేశ మందిరాల్లో ఆధునిక సౌకర్యాలను కల్పించేందుకు ఎన్?ఆర్?ఎల్?ఎం (నేషనల్? రూరల్? డెవలప్?మెంట్? ఫండ్) కేంద్ర ప్రభుత్వ నిధులను వెచ్చించనున్నారు. మొత్తం రూ.68 లక్షలతో బల్లాలు, కుర్చీలు, ఫర్నీచర్, గదులకు ఆకట్టుకునే రంగులు, ప్రొజెక్టర్, ఇంటర్నెట్, కంప్యూటర్, ఆన్?లైన్?లో దూరదృశ్య శ్రవణ మాధ్యమ శిక్షణకు పెద్ద స్క్రీన్‌తో కూడిన టీవీ, సరిపడా ఫ్యాన్‌లు, టాయిలెట్స్? తదితరాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

# అదనపు యూనిట్లు.. అందుబాటులో సేవలు

గోదావరిఖని : ప్రతి బోధనాసుపత్రిలో అదనంగా రెండు డయాలసిస్ యూనిట్లు(మిషన్లు) ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయం తీసుకోవడంతో అత్యవసరమైన వారికి సేవలు అందుబాటులోకి రానున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, బోధనాసుపత్రుల్లో 102 రక్తశు ద్ధి కేంద్రాలున్నప్పటికీ అత్యవసరమైన వారికి డయాలసిస్ సేవలు అందించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కేవలం అత్యవసర సమయంలో మాత్రమే వినియోగించేలా ప్రతి బోధనాసు పత్రిలో అదనంగా రెండు యూనిట్లు ఏర్పాటు చేయడంతో అత్యవసర విభాగంలో రక్తశుద్ధి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

సాధారణంగా రక్తశుద్ధి కేంద్రాల్లో షిఫ్టుల వారీగా సమయాన్ని



కేటాయిస్తారు. కేటాయించిన సమయం ప్రకారం కేంద్రాలకు వచ్చి రక్తశుద్ధి చేయించుకొని వెళ్తుంటారు. ఈ సమయంలో ఎవరికైనా రక్తశుద్ధి అవసరమైతే చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. రెగ్యులర్‌గా చేయించుకునేవారిని ఆపాల్సి ఉంటుంది. ఇది వారి ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారనుంది. ఈ నేపథ్యంలో కేవలం అత్యవసరమైన వారికి మాత్రమే అదనపు యూనిట్లలో రక్తశుద్ధి చేసే అవకాశం ఉ ండగా రెగ్యులర్ రోగులకు ఎలాంటి ఇబ్బందులుండవు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆరు కేంద్రాల్లో 40 యూనిట్లు అందుబాటులో ఉండగా 287 మంది రెగ్యులర్‌గా రక్తశుద్ధి చేయించుకుంటున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

# ర్యాగింగ్‌కు ముకుతాడు వేసేదెలా?

సంగారెడ్డి: ఇంటర్ నుంచి డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఎంబీబీఎస్ ఇలా వివిధ స్థాయిలోని కళాశాలల్లో ఏదో రూపంలో ర్యాగింగ్ జడలు విప్పుతోంది. దీన్ని అరికట్టేందుకు కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా జాడ లేదు. ఏర్పాటైనవి నామమాత్రంగానే పనిచేస్తున్నాయి. బాధితులు ఫిర్యాదు చేయలేక కుమిలి పోతున్నారు. ఎవరైనా ధైర్యం చేసి కళాశాల యజమాన్యం ద ృష్టికి తీసుకెళ్తే బయటకు పొక్కకుండా లోలోపల సముదాయిస్తున్నారు. ర్యాగింగ్ భరించలేక విద్యార్థి ప్రాణాలు తీసుకునే ప్రయత్నం చేస్తే కడుపునొప్పితోనే.. చదువులో ఒత్తిడితోనో అనే సాకులు బయటకు వినిపిస్తున్నాయి. నిజానిజాలు సమాధి అవుతున్నాయి. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థుల జీవితాలు ర్యాగింగ్‌కు బలి అవుతుండటం విషాదకరం.

**అవగాహనతోనే అడ్డుకట్ట**

రెండు రోజుల క్రితం సంగారెడ్డి వైద్య కళాశాలలో జరిగిన ఘటన విషయమై పట్టించుకునే వారే కరవయ్యారనే విమర్శలున్నాయి. తర్వాత మాత్రం పోలీసులు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు, ర్యాగింగ్ నిరోధక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. కొత్తగా చేరిన విద్యార్థులకు అవగాహన కల్పించాల్సి ఉ ంది. సీనియర్లు తమ ఆధిపత్యం కోసం జూనియర్లను వేధింపులకు గురి చేస్తున్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని ఓ వైద్యకళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థిని సీనియర్లు ర్యాగింగ్ చేశారు. బాధితుడి తల్లి ఫిర్యాదు చేయడంతో వెల్లడైంది. చట్టం కింద ఎనిమిది మందిపై కేసు నమోదైంది.

**ఎవరెవరు ఏం చేయాలి?**

ప్రిన్సిపల్ లేదా డైరెక్టర్ ఛైర్మన్‌గా ఉండే నిరోధక కమిటీలు ర్యాగింగ్ జరుగకుండా పర్యవేక్షించాలి.

ర్యాగింగ్ చేస్తే భవిష్యత్తు సమస్యలపై అవగాహన కల్పించాలి.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు, ర్యాగింగ్ నిరోధక కమిటీలు సమావేశాలు నిర్వహించాలి.

కలెక్టర్లకు నివేదికలు సమర్పించాలి.

ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని 1997లో తీసుకొచ్చారు.

జైలు శిక్ష తప్పదు

పరితోశ్ పంకజ్, ఎస్పీ, సంగారెడ్డి

ర్యాగింగ్‌కు పాల్పడితే బాధ్యులకు జైలు శిక్ష తప్పదు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. చట్టాలు కఠినంగా ఉన్నాయి. కొన్ని ఘటనల స్థాయితో జీవితాంతం జైలు జీవితం గడపాల్సి ఉంటుంది. ప్రిన్సిపల్, అధ్యాపకులు సైతం బాధ్యులవుతారు. విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి.

# భుజ బలంతోనే బాహు బిలం

నల్గొండ : వెలుగుమట్ల వద్ద 60 అడుగుల లోతుతో ప్రారంభమై మధ్యలో అత్యధికంగా 105 అడుగుల వరకు లోతు ఉండటం గమనార్హం. దీనిలో ఏడాది పొడవునా నీరు నిలిచి ఉంటుంది.

నాడు ఆధునిక యంత్రాలు లేవు.. కొండల్ని పిండిచేసే సామగ్రి లేదు. భుజ బలమే శ్రమజీవుల ఆయుధం. తమ రెక్కల కష్టంతోనే అతి లోతైన కాల్వను తవ్వేశారు. ఏళ్లు గడుస్తున్నా అక్కడి దృశ్యాలు నేటికీ గగుర్పాటుకు గురిచేస్తూనే ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. పూర్వ ఏపీలోని ఖమ్మం, కృష్ణా జిల్లాల్లో సాగునీటి అవసరాలు తీర్చేందుకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వ నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా 1975లో పాలేరు చెరువు నుంచి ఏపీ నూజివీడు వరకూ కాల్వ నిర్మాణం ప్రారంభించారు. ఖమ్మం నగరానికి చేరువగా ఉన్న రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామం వద్ద ఎత్తైన నేలను తొలిచే క్రమంలో భాగంగా సన్నని లోతైన కాలువ (డీప్‌కట్) నిర్మాణం చేపట్టారు. వెలుగుమట్ల వద్ద నుంచి వి.వెంకటాయపాలెం గ్రామ శివారు వరకు కిలోమీటరు పొడవున దీన్ని నిర్మించారు. పూర్తిగా మానవ వనరులతోనే దీన్ని తవ్వారు. నగర, పరిసర వాసులు గతంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఎదుర్కొన్న సమయంలో ఈ డీప్‌కట్‌లో జలాలే అవసరాలను తీర్చాయి. స్థానిక పొలాలకు మాత్రం ఈ జలాలు అందే పరిస్థితి లేకపోవటంతో రైతులు కాల్వకు ఇరువైపులా విద్యుత్తు మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ డీప్‌కట్ ఆధారంగా గతంలో కొదుమూరు–వందనం, ఇటీవల మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు.

# ఆశ 'జావ' గారుతోంది..

దహెగాం :అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు రాగిజావ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఓ ట్రస్టు ద్వారా జావ అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఏడాది కిందట ప్రకటించారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు ఇంకా రాకపోవడంతో జిల్లాలో కార్యక్రమానికి అడుగులు ముందుకు పడటంలేదు. ఆచరణలోకి వస్తే పేద కుటుంబాల చిన్నారుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జిల్లాలో 1193 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. 6 ఏళ్ల వయసులోపు పిల్లలు 53,093 మంది ఉన్నారు. గర్భిణులు 6443, బాలింతలు 5813 మంది లబ్ధిపొందుతున్నారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటా-పాటలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే వీరికి ఏకరూప దుస్తువులు అందించింది. మంత్రి ప్రకటన మేరకు రాగిజావ కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకొస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. వారు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన పోషకా



లు అందుతాయి. జిల్లాలో తీవ్ర పోషణ, అతి తీవ్ర పోషణ లోపంతో సుమారు 2 వేల మంది వరకు చిన్నారులు బాధపడుతున్నారని అధికారిక లెక్కలు చెప్తున్నాయి.

**అధిక పోషకాలు..**

100 గ్రాముల రాగుల్లో 328 కేలరీల శక్తి ఉంటుంది. ఐరన్ 3.9 మిల్లీ గ్రాములు, సోడియం 11 మి.గ్రా., కాల్షియం 344 మి.గ్రా., పోటాషియం 408 మి.గ్రా. ఉంటాయి. పిల్లల ఎముకలు దృఢంగా మారడానికి కాల్షియం ఉపయోగపడుతుంది. ప్రొటీన్, ఫైబర్‌తో పాటు ఐరన్ మోతాదు ఎక్కువగా ఉండి రక్తహీనతను తగ్గిస్తుంది.

'సి' విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మాంసకృత్తులు ఎక్కువగా ఉంటాయి కండరాలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు రక్తం తయారు కావడానికి దోహదపడుతుంది.

ప్రస్తుతం అందజేస్తున్న ఆహారం గ్రాముల్లో బియ్యం 75 నూనె 5 కందిపప్పు 15 కూరగాయలు 25 గుడ్డు 1

# ఆఖరి మజిలీ.. అవస్థల లోగిలి

దహెగాం :ఈ రెండు చిత్రాలు దహెగాం మండలంలోని లగ్గాం, చౌక పంచాయతీలకు సంబంధించిన వైకుంఠధామాలు. ఇవి వాగులకు సమీపంలో ఉండటంతో.. నిర్మించిన ఏడాదిలోనే వరదలకు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు మృతదేహాలను సమీప పెద్దవాగుకు వెళ్లి దహన సంస్కారాలు చేస్తున్నారు. సరైన ప్రణాళిక లేకపోవడంతో నిధులు వరదల పాలయ్యాయని, ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్థులు వాపోతున్నారు. జిల్లాలోని పలు వైకుంఠధామాలు దెబ్బతిని అంతిమ సంస్కారాలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో ఆఖరి మజిలీకి ఇబ్బందులు ఎదురుకావద్దనే ఉద్దేశంతో.. గత ప్రభుత్వం పంచాయతీకి ఒకటి చొప్పున వైకుంఠధామం నిర్మించిన విషయం విదితమే. అయితే చాలా చోట్ల గ్రామాల్లో వరదలకు ధ్వంసమయ్యాయి. అయినప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడంతో.. శిథిలావస్థకు చేరుతున్నాయి. నూతన సర్పంచులైనా వాటిని పట్టించుకుని వినియోగం లోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఆయా మండలాల గ్రామాల్లోని వైకుంఠధామాలపై పరిశీలన కథనం. **ఒక్కో నిర్మాణానికి రూ.12 లక్షలు** జిల్లాలో 335 వైకుంఠధామాలు నిర్మించారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా.. ఒక్కో దానికి రూ.12 లక్షలు కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా రూ.40.20 కోట్లతో నిర్మాణాలు పూర్తిచేశారు. కాగా కొన్నిచోట్ల స్లాబులుండగా, మరికొన్ని చోట్ల రేకులతో మమ అనిపించారు. చాలా గ్రామాల్లో వాగులు, చెరువులు, కుంటలకు సమీపంలో నిర్మించడంతో.. కట్టిన ఏడాదికే వర్షాకాలంలో వరదల ప్రభావంతో దెబ్బతిన్నాయి. దీంతో నిరుపయోగంగా మారాయి. మరికొన్ని గ్రామాల్లో వైకుంఠధామాలను కిలోమీటర్ల దూరంలో నిర్మించడంతో అక్కడికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఉన్న వాటి నిర్వహణపై కూడా పర్యవేక్షణ కొరవడట ంతో.. చాలాచోట్ల ధ్వంసమవుతున్నాయి. కొన్నిచోట్ల





ఉపయోగిస్తున్నా.. పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారాయి. నీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా అంతిమ సంస్కారాలకు సరైన సౌకర్యాలు లేక ఇప్పటికీ చాలా గ్రామాల్లో చెరువు శిఖం భూములు, పంట పొలాలు, కాలువ గట్లపైన, వాగుల్లో మృతదేహాలకు దహన సంస్కారాలు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు విన్నవిస్తున్నారు.వాంకిడి మండలంలోని కమాన గ్రామ పంచాయతీ వైకుంఠధామం ఇది. నిర్మించిన సంవత్సర కాలంలోనే వరదలకు సగంమేర కొట్టుకుపోగా.. మిగతా భాగం ఎవరూ పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. పిల్లరు కుంగిపోయింది. మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇక్కడ తుమ్మచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. దీంతో గ్రామస్థులు ఇక్కడ దహన సంస్కారాలు చేసేందుకు రావడం లేదు.

# మిషన్ ఖమ్మం కార్పొరేషన్!

ఖమ్మం : కమాన్‌బజార్ న్యూస్‌టుడే: ఖమ్మం నగరపాలక సంస్థ ప్రస్తుత పాలకవర్గం పదవీ కాలం మరికొద్ది నెలల్లో పూర్తికానుంది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరగనున్న నగర పాలక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. నగరపాలక పీఠమే లక్ష్యంగా సంస్థాగత ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇటీవల నగర పార్టీ అధ్యక్షుడిగా నాగండ్ల దీపక్‌చౌదరిని నియమించింది. ఈ నేపథ్యంలోనే నామమాత్ర కమిటీలతో సరిపెట్టకుండా 'మిషన్ ఖమ్మం కార్పొరేషన్' లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసే పనిలో నిమగ్నమైంది. సుదీర్ఘ కాలం తర్వాత నగర కాంగ్రెస్ కమిటీని పూర్తిస్థాయిలో నియమించేందుకు కసరత్తు ముమ్మరం చేసింది. బూత్ స్థాయి నుంచే.. ఖమ్మం పురపాలికగా ఉన్నపుడు కాంగ్రెస్ నేతృత్వంలో రెండుసార్లు పాలకవర్గం ఏర్పాటైంది. కార్పొరేషన్‌గా విస్తరించిన తర్వాత 2016 నుంచి ఇప్పటివరకు రెండుసార్లు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌కు అధికారం దక్కలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉండటం, జిల్లాలో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవటంతో ఈసారి కేఎంసీపై జెండా ఎగురవేయాలని భావిస్తోంది. **కసరత్తు ఇలా..**ప్రణాళికలో భాగంగా గతంలో లేనట్టు ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున క్రియాశీలక కార్యకర్తల పేర్లను సేకరిస్తున్నారు. వీరి పేర్లను ఎంపిక చేసే బాధ్యత స్థానిక కార్పొరేటర్లు, ముఖ్య నాయకులకు అప్పగించారు. జనంలో ఉంటూ సేవలందించే వారికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఇదే క్రమంలో పాత, కొత్త మేళవంగా కమిటీలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. బూత్ కమిటీల్లో చోటు దక్కకున్నా నగర, జిల్లా కమిటీల్లో ప్రాధాన్యం కల్పించేందుకు డివిజన్ల వారీగా ఆశావహుల పేర్లను జిల్లా శాఖ కోరుతోంది. రెండు నెలల క్రితం ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు డివిజన్ల వారీగా ఇలాంటి జాబితా సేకరించారు. ఎంపికలో తాజాగా తీసుకునే పేర్లతోపాటు వాటిని కూడా పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని నాయకులు చెబుతున్నారు.

# బీ'డర్'.. రహదారి!



జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణ శివారులోని రైల్వేగేటు సమీపంలో లారీ, కారు ఢీకొని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. న్యాల్‌కల్ మండలం గణేశ్‌పూర్ వద్ద సోమవారం ద్విచక్ర వాహనాన్ని కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందారు. ఇవీ జహీరాబాద్-బీదర్ అంతర్రాష్ట్ర రహదారిపై జరిగిన ప్రమాద ఘటనల్లో కొన్ని. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత ప్రయాణికులు బీదర్ నుంచి హైదరాబాద్, బెంగళూరు పట్టణానికి రాకపోకలు సాగించాలంటే ఈ రహదారి ప్రధానం. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. తరచూ ప్రమాదాలు జరుగుతూ పలువురు ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు దివ్యాంగులుగా మారుతున్నారు. అయినా ప్రమాదాల నివారణపై అధికారులు దృష్టి సారించడంలేదు.

**జాడలేని సూచికలు..**

పాత ఆర్టీఏ చెక్‌పోస్టు నుంచి బీదర్ వరకు 32 కి.మీ పొడవునా రహదారి సాగుతుంది. 19 కి.మీ. జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల మీదుగా తెలంగాణ పరిధి కాగా 13 కి.మీ. బీదర్ కర్ణాటకలోకి వస్తుంది. జిల్లా పరిధిలోకి వచ్చే 19 కి.మీ. దారి మలుపులు, గుంతలు, ఎత్తుపల్లాలుగా ఉంది. ఎక్కడా సూచికలు ఏర్పాటు చేయలేదు. బీదర్ జిల్లా పరిధిలో బోర్డులు ఏర్పాటు చేశారు.

**విస్తరణకు నోచుకోక..**నాలుగు వరుసలుగా విస్తరిస్తామంటూ గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, అప్పటి మంత్రి హరీశ్‌రావు పలుమార్లు ప్రకటనలు చేసినా మోక్షం దక్కలేదు. రెండేళ్ల క్రితం జాతీయ రహదారుల సంస్థ వికారాబాద్ జిల్లా మన్నెగూడ-తాండూరు మీదుగా జహీరాబాద్-బీదర్ రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించేందుకు సర్వే చేపడుతున్నట్లు ప్రకటించిన ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు.

**రహదారి..: జహీరాబాద్-బీదర్**

పరిధి..: జిల్లాలో 19 కి.మీ, బీదర్-13 కి.మీ

ప్రమాదకర ప్రదేశాలు..: జహీరాబాద్ రైల్వేగేటు, దర్గా, డిడ్గి, కొత్తూర్(బి), న్యాల్‌కల్ మం డలం హుసెల్లి, గణేష్‌పూర్, మెటల్‌కుంట, గంగ్వార్, మిర్జాపూర్(బి)

ఘటనలు..: 15 ప్రమాదాల్లో 10 మందికి పైగా మృతి, 22 మందికి పైగా గాయాలు

**నివారణ చర్యలు..:** నాలుగు వరుసలుగా విస్తరించడం, సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్ల ఏర్పాటు

**ప్రమాద నివారణ చర్యలు చేపడతాం..**

శ్రీనివాస్, ఏఈ, ర.భ శాఖ జహీరాబాద్

రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధికి ప్రతిపాదనలు పూర్తయ్యాయి. ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్ణయిస్తాం. సూచికలు, రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాల్లో గుంతలకు మరమ్మతు చేయిస్తాం.

# మారని బతుకులు.. వలస కూలీల వెతలు



పెద్దపల్లి : మండలం గౌరెడ్డిపేటలోని ఓ ఇటుక బట్టీలో గతేడాది విషపూరిత ఆహారం తిని ఇద్దరు కూలీలు మృత్యువాత పడ్డారు. మరికొందరికి దీని ప్రభావంతో డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బట్టీలో పని చేసే కూలీల పిల్లలకు ఏర్పాటు చేసిన పాఠశాలలు మొక్కుబడిగా మారాయి. బడికెళ్లే పిల్లల ట్యూటర్ రికార్డులో ఉండగా.. పిల్లలు పని కేంద్రాల్లోనే పనులు చేయడం నిత్యకృత్యమైంది. సాధారణంగా అక్టోబరు, నవంబరులో మొదలయ్యే ఇటుకల తయారీ సీజన్ వివిధ కారణాలతో ఈ ఏడాది ఆలస్యం అయింది. ప్రస్తుతం ఈ పనులు మొదలుకావడంతో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝూర?ండ్ రాష్ట్రాల నుంచి వలస కూలీలు జిల్లాకు వరుస కడుతున్నారు.

జిల్లాలో 200కిపైగా ఇటుక బట్టీలున్నాయి. కూలీలు ఏడాదిలో ఆరు నెలలపాటు బట్టీల్లో పని చేస్తారు. మిగతా సమయంలో స్వరాష్ట్రానికి వెళ్లి నవంబరు, డిసెంబరులో తిరిగి వస్తారు. వీరి పిల్లల చదువుకు గతేడాది పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేశారు. కానీ ఇవి మున్నాళ్ల ముచ్చటగానే మారిపోయాయి.

వీరికి వైద్య సేవలు సక్రమంగా అందం లేదు. రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే 60కిపైగా బట్టీలున్నాయి. ఒక్కో బట్టీలో కనీసం రెండు వందల మంది కూలీలు పని చేస్తున్నారు. వీరికి అత్యవసర వైద్య సేవలను బట్టీ యజమాని వద్ద పని చేసే సూపర్‌వైజర్లే అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ఎప్పటి మాదిరిగా ఈ సారి కూడా వలస కూలీలకు కనీస వసతులు కల్పించాలనే నిబంధన అమలు కావడం లేదు. పని కేంద్రాలకు దూరంగా ఉండాల్సిన నివాసాలు, బట్టీల చెంతనే అరకొర వసతులతో ఏర్పాటు చేస్తున్నారు. అధికారుల తనిఖీలు జరిగిన సమయంలో మినహా శుద్ధజలం అందించడం లేదు. పిల్లలకు విద్య అందించడం ప్రచారానికే పరిమితమవుతోంది. ఇటుకలు పేర్చిన గోడలపై రేకులు లేదా కవర్లు కప్పి అందులోనే కూలీలకు ఆవాసం కల్పిస్తున్నారు. ఆవాసాలకు సమీపంలో చేతిపంపు లేదంటే నీటి డ్రమ్ములను ఏర్పాటు చేస్తుంటారు. ఆ నీటితోనే వంటలు చేసుకోవడం, తాగడం తప్పనిసరి. బహిరంగ ప్రదేశాల్లో బహిర్భూమికి వెళ్లడం, స్నానాలు చేస్తున్నారు. **పర్యవేక్షణ ఏదీ**ఒక బట్టీలో పని చేసే కూలీలు ఎంత మంది. వారు ఎక్కడి నుంచి వచ్చారు.. కూలీలను పంపించిన ఏజెన్సీకి ప్రభుత్వ గుర్తింపు ఉందా. నిబంధనల ప్రకారం కూలీలకు వేతనాలు అందుతున్నాయా. పని గంటలు, పని కేంద్రాల్లో పరిస్థితులు, నివాస ప్రాంతాల్లో వసతులు తదితర అంశాలపై జిల్లా అధికార యంత్రాంగం ఏనాడూ దృష్టి సారించలేదు. ఫలితంగా తరచూ ఒడిశా సంక్షేమాధికారులు జోక్యం చేసుకోవాల్సి వస్తుందంటే జిల్లా కార్మికశాఖ పనితీరు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం అవుతోంది.

# అక్రమార్కుల.. చెట్టా'పట్టా'ల్



నిజామాబాద్ : నిజామాబాద్ మండలంలోని గుండారం శివారు ప్రాంతం నుంచి మాక్లూర్ మండలం వరకు మూడో రైల్వేలైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందుకు పెద్ద ఎత్తున మొరం అవసరం. ఇక్కడి అవసరాల కోసం పట్టాల సమీపంలోని ప్రభుత్వ స్థలాల గుట్టలను యథేచ్ఛగా తొలిచేస్తున్నారు. దాదాపు ఆరు కిలోమీటర్ల దూరాన.. ఎక్కడ కనిపిస్తే అక్కడ తవ్వేసి పనులకు మొరం తరలిస్తున్నట్లు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా.. మల్లారం, గుండారం సమీప గుట్టల్లో రాత్రీ, పగలనే తేడాల్లేకుండా తవ్వేస్తున్నారు. ఇంకొందరు బయట మార్కెట్‌కు తరలించి టిప్పరు రూ.4 వేల నుంచి రూ.5 వేలకు విక్రయించి సొమ్ము గడిస్తున్నారు.నిజామాబాద్ నగరం పరిసరాలతో పాటు పలు మండల కేంద్రాల్లో మొరం అక్రమ రవాణా నిత్యకృత్యమైంది. పొక్లెయిన్ల సహాయంతో గుట్టలను కొల్లగొడుతున్నారు. ఏ అనుమతులు లేకుండానే భారీగా నిల్వలు తరలించేస్తున్నారు. ప్రకృతి వనరులకు తీరని నష్టం కలుగజేస్తున్నారు. కొన్నిప్రాంతాల్లో నేతలు, అధికారుల అండదండలతోనే ఇదంతా సాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారుల విస్తరణతో పాటు స్థిరాస్తి వెంచర్లు, రైల్వే లైన్ వంటి పనులకు భారీగా మొరం అవసరం అవుతోంది.

**అన్ని చోట్లా.. మొరం దందా**

ఆర్మూర్ పట్టణంలోని యానం గుట్ట, అంకాపూర్ సమీపంలోని వృద్ధాశ్రమం వెనుకనున్న కొండ ప్రాంత ప్రభుత్వ భూముల్లో, పెర్కిట్ దగ్గర మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి. మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్ కొండల్లో, కోటగిరి మండలంలోని ఎత్తోండ, రుద్రూర్ మండలంలోని రాయగిరి గుట్ట వద్ద రాత్రి 11 గంటలు దాటితే వాహనాల రొద మొదలవుతోందని పరిసర గ్రామాల వాసులు పేర్కొంటున్నారు. బోధన్ మండలం ఊట్పల్లి, మోస్రా మండలం 6వ నంబరు తండాలోనూ కొండలను మైదానాలుగా మార్చేస్తున్నారు. ఆయాప్రాంతాల్లో జిల్లా గనుల శాఖ నుంచి అనుమతులు పొందిన క్వారీలేవీ లేవు.

**రూ. లక్షల ఆదాయానికి నిత్యం గండి** అనుమతి పొందిన క్వారీల్లోంచి టన్ను మొరం తరలిస్తే గుత్తేదారులు ప్రభుత్వానికి రూ.40 చొప్పున రాయల్టీ చెల్లించాలని గనుల శాఖ చెబుతోంది. కానీ, జిల్లావ్యాప్తంగా అనధికారిక క్వారీల్లోంచి నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లలో మొరం తరలుతోంది. దీనివల్ల విలువైన ప్రకృతి వనరులు తరిగిపోతుండగా, సర్కారు ఖజానాకు రోజుకు రూ.లక్షల్లో గండి పడుతోంది. తవ్వకాలు చేపట్టిన గుంతలు తటాకాలను తలపిస్తుండగా.. మూగజీవాలతో పాటు మనుషులు సైతం ఊహించని ప్రమాదాల్లో విగతజీవులుగా మారుతున్నారు. ఇకనైనా తనిఖీలతో అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆక్రమణలకు అడ్డుకట్ట!

ఆదిలాబాద్ :పట్టణానికి ఆనుకొని దాదాపు 114 ఎకరాల్లో విస్తరించిన ఖానాపూర్ చెరువుకు మూడువైపులా కట్ట నిర్మించి ఉండగా వెనుక వైపు లేదు. దీంతో కొన్నేళ్లుగా చెరువు స్థలం ఆక్రమణకు గురవుతూ వస్తోంది. భవిష్యత్తులో చెరువు ఆక్రమణకు గురికావొద్దంటే.. చుట్టూ కట్ట నిర్మించాలని నిర్ణయించారు. ఖానాపూర్ చెరువు పరిస్థితి అధ్వానంగా తయారైంది. పట్టణానికి ఆనుకుని 114 ఎకరాల్లో విస్తరించిన చెరువు.. పర్యాటకానికి అన్నివిధాలా అనుకూలించే పరిస్థితులు ఉన్నా సుందరీకరణకు నోచుకోవడం లేదు. చెరువు స్థలం ఆక్రమణకు గురై ఆహ్లాదాన్ని పంచకపోగా ఇటు మత్స్యకారుల ఉపాధికి తీరని నష్టం కలుగుతోంది. అమృత్ 2.0 పథకం కింద చెరువు పునరుద్ధరణకు రూ.3.14 కోట్లు మంజూరుకాగా, డీపీఆర్‌లో చెరువు చుట్టూ కట్ట నిర్మించాలని నిర్ణయించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఎలా ముందుకెళ్తారో?**

చెరువు స్థలం ఆక్రమణకు గురికావడంతో గతేడాది సెప్టెంబరులో అధికారులు సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం, బఫర్‌జోన్‌లో ఎన్ని నివాసాలు ఉన్నాయో లెక్క తేల్చేందుకు బల్దియా, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే చేశారు. చెరువు వాస్తవ ఎఫ్‌టీఎల్ పరిధిలోని కొన్ని ఇళ్లకు మార్కింగ్ చేశారు. కొన్నేళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారు అభ్యంతరం వ్యక్తం చేయడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. దీంతో రెండు రోజులకే సర్వే నిలిపివేశారు. ప్రస్తుతం అమృత్ 2.0 పథకం కింద చెరువుకు వలయాకార కట్ట నిర్మించాల్సి ఉంది. దీంతో అధికారులు కట్టను ఎలా నిర్మిస్తారు..? ఆక్రమణల విషయంలో ఎలా ముందుకెళ్తారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.



**చిగురించిన ఆశలు**

గతంలో ప్రభుత్వం మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దుతామని 2017లో మిషన్ కాకతీయ పథకం కింద రూ.4.83 కోట్ల నిధులను వెచ్చించింది. అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు నాసిరకంగా జరిగాయి. చాలాచోట్ల చెరువు కట్ట కోతకు గురైంది. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినా వెలగడం లేదు. చెరువంతా గుర్రపు డెక్క వ్యాపించింది. గతంలో ఇదే చెరువు కింద ఏటా 100-150 టన్నుల చేపల దిగుబడి వచ్చేదని, వందలాది మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి లభించేదని మత్స్యకారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం చెరువు అభివృద్ధి చేయాలని తలపించడంతో అటు ఆహ్లాదంతో పాటు మత్స్యకారుల్లో ఆశలు చిగురించాయి.

**కలెక్టర్ ఆదేశం మేరకు**

అరుణ్, డీఈ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ

అమృత్ 2.0 పథకం కింద రూ.3.14 కోట్లు మంజూరయ్యాయి. ఖానాపూర్ చెరువు చుట్టూ కట్టను నిర్మించాల్సి ఉంది. గుత్తేదారుతో ఒప్పందం చేసుకోవాల్సి ఉంది. ఆక్రమణల విషయంలో కలెక్టర్ ఆదేశానుసారం ముందుకెళ్తాం.

# ఆగదు కాలం.. ఆపకు పయనం

దండేపల్లి : ఓ అడుగు ముందుకు పడిందంటే.. దాన్ని వెనక్కి తీసుకోవచ్చు. సమయం అలా కాదు. గడిచిన కాలం వెనక్కి రాదు. వచ్చే రెండు నెలల్లో ఇంటర్ తర్వాత పది, డిగ్రీ తదితర పరీక్షలు జరగనున్నాయి. ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు సైతం ప్రకటనలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో విలువైన సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే దానిపై 'న్యూస్‌టుడే' కథనం.

**డబ్బుకన్నా మిన్న** గడిచిన రోజు రద్దు చేసిన చెక్కు లాంటిది. చేతిలో ఉన్న డబ్బును ఎలా సద్వినియోగం చేస్తావో అలాగే సమయాన్ని వినియోగించుకోవాలి. ప్రధానంగా చదువు, నిద్రకు సమయాన్ని కేటాయించుకోవాలి. సమయానికి విలువ ఇవ్వాలి. అప్పుడే విజయతీ రాలకు చేరుస్తుంది.

**కబుర్లతో కాలక్షేపం..**కళాశాలకు వెళ్లే విద్యార్థులు పాఠ్యాంశాలంటే బోరు అంటూ తరగతి గదుల నుంచి బయటకు వచ్చేస్తున్నారు. బేకరీ, చరవాణులతో సమయం గడుపుతున్నారు. కబుర్లకు గుడ్‌బై చెబితేనే బంగారు జీవితం సొంతమవుతుంది.

**ఇవి పాటిస్తే ప్రయోజనం**1.చరవాణి అవసరం మేరకే వాడండి. వినియోగానికి తగిన సమయం కేటాయించి పరిమిత సమయం వరకు వాడండి. 2.అదే పనిగా చాటింగ్ చేస్తే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని గ్రహించండి. అంతర్జాలమంటే కేవలం వినోదం కోసం కాదు అమితమైన విజ్ఞానాన్ని కూడా పొందవచ్చని తెలుసుకోండి. ఏ రోజు పనులను అదే రోజు చేయండి. వాయిదా వేయొద్దు.

3.చదువుతో పాటు నిద్రకు తగిన సమయం కేటాయించండి. ఆరోగ్య



సూత్రాలు పాటించండి.

4.ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవాలి. మేధస్సు పెంచుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించాలే తప్ప సరదాలకు వృథా చేయకూడదు. మంచి మిత్రులతో స్నేహం చేస్తే విజ్ఞానం వస్తుంది.

ఉమ్మడి జిల్లాలో పది, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వివరాలు

ఇంటర్ ప్రథమ సంవత్సరం 32,165

ద్వితీయ 29,870

పదో తరగతి 18,475

డిగ్రీ 48,895

లక్ష్యం తెలుసుకోవాలి ప్రతి విద్యార్థికి ఏదో ఒక లక్ష్యం తప్పనిసరి. లేదంటే జీవితం అంధకారమవుతుంది. చాలా మంది పది, ఇంటర్‌కు వచ్చే సరికి జీవిత లక్ష్యం ఏమిటి అని అడిగితే ఇంకా నిర్ణయించుకోలేదని చెబుతారు. మరికొందరు స్థాయికి మించి లక్ష్యం నిర్ణయించుకొని ఒత్తిడికి గురవుతుంటారు. అర్హత, ఆసక్తి అనుకూలత వంటి అంశాలను ఆధారంగా తీసుకొని లక్ష్యం ఏర్పరుచుకోవాలి. దీనిని సాధించాలంటే ప్రణాళిక అవసరం. అంటే కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అస్మిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, దండేపల్లి

**ఎవరికైనా 24 గంటలే..** ఎవరికైనా రోజుకు ఇరవై నాలుగు గంటలు సమయమే ఉంటుంది. సమయానికి పేద, ధనిక లాంటివి ఉండదు. తరగతి గదుల్లో కొందరు విజేతలుగా ఉంటే మరికొందరు పరాజితులవుతున్నారు. చదువుపై దృష్టి పెట్టడం, ప్రణాళికాబద్ధంగా చదువుకోవటంలో ఉన్న వ్యత్యాసమే దానికి కారణం. బలిజపెల్లి కిషన్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు




హైదరాబాద్ : తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేటాయిస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా వెళ్లడం ప్రయాణికులకు ఉపయుక్తం కానుంది. చర్లపల్లి జంక్షన్ నుంచి తిరువనంతపురం మధ్య సూపర్ ఫాస్ట్ రైలును కేటాయించింది. శుక్రవారం తిరువనంతపురం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు.

తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ.. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగనుంది. తిరువనంతపురంలో ఉదయం 10.45 గంటలకు ప్రారంభమై.. చర్లపల్లికి మరుసటి రోజు సాయంత్రం 4.30 గంటలకు చేరుకుంటుంది. తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కేటాయించడం పట్ల.. ప్రధాని మోదీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**తొలి రైలు ఇలా..** ఇప్పటికే చర్లపల్లి – ముజఫర్‌పూర్ (బిహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసు నడుస్తోంది. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక వసతులున్న అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేంద్రం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

చర్లపల్లి – ముజఫర్‌పూర్ మధ్య అమృత్ భారత్ రైలు తెలంగాణలోని చర్లపల్లి నుంచి ఉదయం 4.05 గంటలకు ప్రారంభమై.. కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, సిర్పూర్ కాగజ్‌నగర్ మీదుగా మహారాష్ట్రలోకి అడుగుపెడుతుంది. ముజఫర్‌పూర్‌కు మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు చేరుకుంటుంది.

## 'చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్'.. స్టడీ చేస్తున్నాం: మంత్రి నారా లోకేశ్

దావోస్: ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించింది. ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్?లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు.



"ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్?ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్?వర్క్? అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం" అని లోకేశ్? వెల్లడించారు.

**సీఎం రేవంత్‌తో లోకేశ్ భేటీ...** దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. "రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్?వన్?గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు.




అమరావతి: క్యారెక్టర్ లేని మాజీ సీఎం జగన్ క్రెడిట్ గురించి మాట్లాడటం విడ్డూరమని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం చేశారని ఆయనకు క్రెడిట్ ఇవ్వాలని మండిపడ్డారు. "వైకాపా హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. విద్యుత్‌శాఖను జగన్ సర్వనాశనం చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.30వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేశారు. పీపీఏలు రద్దు చేశారు. వీటన్నింటి క్రెడిట్ కచ్చితంగా జగన్‌కు ఇవ్వాలి. మళ్లీ ఏం మొహం పెట్టుకుని ఆయన మాట్లాడుతున్నారు. వైకాపా అధికారంలో ఉండుంటే రాష్ట్రం అప్పులకుప్పగా మారడంతో పాటు విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేది. రాష్ట్రాన్ని చోరీ చేసిన జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడుతుంటే జనం నవ్వుకుంటున్నారు" అని గొట్టిపాటి రవికుమార్ అన్నారు.




నంద్యాల : అర్ధరాత్రి సమయం.. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు టైరు పేలడంతో అదుపుతప్పింది.. డివైడర్ మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధమైంది.. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు నుంచి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్?కు వెళ్తున్న ఓ ఏఆర్‌బీసీవీఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బుధవారం అర్ధరాత్రి 2 గంటలు దాటాక నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్ట వద్ద ప్రమాదానికి గురైంది. టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు లారీ డ్రైవర్, క్లీనర్ మృతిచెందారు. ప్రమాదం జరిగిన తర్వాత బస్సుకు మంటలు వ్యాపించారు. ఆ దారిన వెళ్తున్న డీసీఎం డ్రైవర్ వాహనాన్ని ఆపి బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. కిటికీల్లోంచి దూకేయడంతో పదిమందికిపైగా ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. మంటలు విస్తరించడంతో లారీ కూడా కాలిపోయింది. బస్సు డ్రైవరుతో పాటు లారీ చోదకుడు, క్లీనర్? మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. ప్రయాణికుల లగేజీ మొత్తం బూడిదైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## జగన్ పొర్లు దండాలయాత్ర చేసినా ప్రజలు నమ్మరు: ఎమ్మెల్సీ పంచుమర్తి



అమరావతి: జగన్ పాదయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర చేసినా ప్రజలు నమ్మరని తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. నాటి వైకాపా అరాచక పాలనను తలచుకుంటేనే ప్రజలు వణికిపోతున్నారని చెప్పారు. "అధికారంలో ఉన్న ఐదేళ్లూ వైకాపా నేతలు రాష్ట్రాన్ని రాబంధుల్లా పీక్కుతిన్నారు. అప్పుడు ఇచ్చిన హామీలు అమలుచేయని జగన్.. ప్రజల్లోకి ఎలా వెళ్తారు. రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి సుస్థిరపాలనను ప్రజలు కోరుకుంటున్నారు" అని అనురాధ అన్నారు.



## తిరుమలలో 'రథసప్తమి'.. 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు: బీఆర్ నాయుడు

తిరుమల: తిరుమల శ్రీవారి సన్నిధిలో ఈనెల 25న రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులతో కలిసి ఏర్పాట్ల వివరాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

"రథసప్తమి రోజున ఏడు వాహనసేవలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై.. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో వాహనసే వలు ముగుస్తాయి. వైకుంఠ ద్వార దర్శనాలు, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. అలాగే రథసప్తమి వేడుకలను కూడా వైభవంగా నిర్వహిస్తాం. రద్దీ దృష్ట్యా తిరుపతిలో 24 నుంచి 26 వరకు సర్వదర్శనం టోకెన్ల జారీ రద్దు చేశాం. మాడవీధుల్లో 3,700 మంది శ్రీవారి సేవకుల సాయంతో 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాం. 1,260 మంది పోలీసులు, 1200 మంది విజిలెన్స్ సిబ్బందితో భక్తులకు భద్రతా ఏర్పాట్లు చేశాం.

ఆర్టీసీ బస్సుల ద్వారా 2,300 ట్రిపులు నడిచేలా ప్రణాళికలు రూపొందించాం. వాహనసేవల ముందు 56 కళా బృందాలతో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఉంటాయి. 2.50 లక్షల మంది భక్తులు రథసప్తమి వేడుకలకు వస్తారని అంచనా" అని తెలిపారు. అంతకుముందు తిరుమలలోని నాలుగు మాడవీధుల్లో తితిదే అధికారులతో కలిసి బీఆర్ నాయుడు తనిఖీలు చేశారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల సౌకర్యాలపై తితిదే, విజిలెన్స్ అధికారులతో చర్చించి, పలు సూచనలు చేశారు.

## రథ సప్తమి వేడుకలకు ప్రభుత్వ సహకారం: మంత్రి ఆనం




తిరుమల, జనవరి 22: తిరుమల శ్రీవారిని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గురువారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు తన విదేశీ పర్యటనను ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం అక్కడ పెద్దఎత్తున పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారని ఆనం వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని ఆలయాలు శోభాయమానంగా ఉన్నాయన్న ఆయన.. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించామన్నారు. హిందూ ధర్మ ఆచారాలకు అనుగుణంగా సంక్రాంతిని విజయవంతంగా జరుపుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆధ్యాత్మిక రాజధానిగా అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఆనం అన్నారు. అరసవిల్లి సూర్యనారాయణ దేవాలయంలో జరిగే రథ సప్తమి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. సంబంధిత ఏర్పాట్లను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులు సంయుక్తంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. తిరుమలలో జరిగే ఈ వేడుకలకు టీటీడీ బోర్డు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్సవాలకు అన్ని రకాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారాయన.




అమరావతి, జనవరి 22: ఏపీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించిన కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఎదుట హాజరయ్యారు. ముగ్గురు అధికారులతో కూడిన ఈడీ బృందం.. రూ.3500 కోట్ల లిక్కర్ కుంభకోణంలో జరిగిన అవకతవకలపై మాజీ ఎంపీని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా వచ్చిన నగదును విదేశాలకు తరలించడం, హవాలా, షెల్ కంపెనీలపై ఈడీ ఆరా తీస్తోంది. డిజిటల్ పేమెంట్స్ కాకుండా నగదు రూపకంగా ఎందుకు వసూలు చేశారని ఈడీ ప్రశ్నించినట్లు సమాచారం. మద్యం పాలసీ రూపకల్పనపై మూడు సార్లు తన సమక్షంలోనే సిట్టింగ్‌లు జరిగాయని.. కానీ ఈ పాలసీతో తనకు సబంధం లేదని విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఇచ్చినట్టు తెలుస్తోంది. విధాన నిర్ణయాల నుంచి రహస్య ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏపీ సిట్ అధికారులు దర్యాప్తు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ స్కామ్‌లో భారీగా ఆర్థిక లావాదేవీలు జరిగాయని, షెల్ కంపెనీలకు అక్రమంగా నగదు తరలించారని, హైదరాబాద్ కేంద్రంగా మద్యం రూపకల్పన, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని సిట్ గుర్తించింది. అయితే.. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని ఈడీ భావించింది. అందులో భాగంగానే విజయసాయిరెడ్డికి నోటీసులు పంపిన ఈడీ.. వ్యక్తిగతంగా నేడు విచారణకు రావాల్సిందిగా పేర్కొంది. ఏపీ లిక్కర్ స్కామ్ దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా పలువురు భావిస్తుండగా.. దాదాపు రూ.3,500 కోట్ల వరకు స్కామ్ జరిగినట్లు ఏపీ సిట్ ఆధారాలతో సహా బయటపెట్టిన విషయం తెలిసిందే.

ఇందులో ముడుపులు, మద్యం పాలసీ రూపకల్పనలో అవకతవకలు, అవినీతి జరిగిందని సిట్ గుర్తించింది.

ముడుపుల ద్వారా వచ్చిన నగదును షెల్ కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారని.. విదేశీ అకౌంట్లకు జమయ్యిందనే అభియోగాలు, ఆరోపణల నేపథ్యంలో దీనిపై ఈడీ అధికారులు పూర్తి స్థాయిలో విజయసాయి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు.




విజయవాడ: కానిస్టేబుల్ జయశాంతి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను గురువారం ఉదయం కలిశారు. ఆమెతో కలిసి మంత్రి అల్పాహారం చేశారు. రంగంపేటకు చెందిన జయశాంతి ఇటీవల విధి నిర్వహణలో లేకపోయినా బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్‌ను చక్కదిద్దారు. విషయం తెలుసుకున్న మంత్రి అనిత రెండ్రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. ఆ సంభాషణలో మంత్రిని కలవాలనుందని జయశాంతి కోరారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్‌ను పిలిపించుకొని వారితో కలిసి అనిత అల్పాహారం చేశారు. ఆమె కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రిని కలవడం పట్ల జయశాంతి ఆనందం వ్యక్తం చేశారు.

## బ్లాక్ వెల్వెట్ చీరలో ఫాతిమ నాజూకు సొగసు

దంగల్ ఫేం ఫాతిమా సనా షేక్ చురుకైన హావభావాలు, ఫ్యాషన్ సెన్స్ కి ప్రత్యేకించి ఫ్యాన్సున్నారు. ఇటీవల ఈ బ్యూటీ బొద్దుతనం నుంచి మారిపోయి, సన్నజాజి తీగలా మెరిసిపోతోంది. మొన్నటికి మొన్న ఓ ఇంటర్వ్యూలో ఈ బ్యూటీ చెప్పిన కొన్ని వ్యక్తిగత అనారోగ్య సమస్యలు నిజంగా అభిమానులకు షాకిచ్చాయి. తనకు అదుపు తప్పి తినే అలవాటు ఉందని, దానివల్ల చాలా బరువు పెరిగానని, తిండిని కట్టేసే శక్తి తనకు లేదని ఫాతిమా చెప్పింది. తినడానికి ఏదైనా ఉంటే, గంటల తరబడి తినగలనని అది చూసి సహచరులు ఝుడుసుకుంటారని కూడా చెప్పింది. బాగా తినే అలవాటు చాలా పెద్ద సమస్య. సెట్ లో అందరూ చూస్తుంటే సిగ్గుగా ఉండేదని కూడా చెప్పింది. కానీ ఇప్పుడు దానిని అధిగమించానని తెలిపింది. ఫాతిమా ఆహార నియమాలను మార్చుకుంది.. చికిత్సను తీసుకుంది. ఫిట్ లుక్ కోసం జిమ్ లో చాలా శ్రమిస్తోంది. ఇటీవల టోన్డ్ లుక్ ను సాధించింది.. రూపం చాలా మారింది. అందాల ఫాతిమ ఇప్పుడు సన్నజాజి తీగను తలపిస్తోంది. తాజాగా విడుదలకు సిద్ధమవుతున్న



గుస్తాక్ ఇష్క్ సినిమా ప్రమోషన్లలో ఫాతిమా నల్ల రంగు వెల్వెట్ చీర ధరించి గుబులు రేపిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. ఇది వింటర్ ఎడిషన్.. బ్లాక్ వెల్వెట్ చీరకు తగ్గట్టుగా, కిల్లర్ కటౌట్ బ్లౌజ్, బోల్డ్ ఎమరాల్డ్ లాకెట్టు ధరించిన ఫాతిమా చాలా స్పెషల్ గా కనిపిస్తోంది. రెడ్ కార్పెట్ పై ఈ బ్యూటీ కిల్లింగ్ గా కనిపించింది. ప్రస్తుతం ఫాతిమా ఐకానిక్ ఫోజులు ఇంటర్నెట్ లో వైరల్‌గా మారుతున్నాయి. ఎత్తైన నెక్‌లైన్, పాలిష్ చేసిన ఫ్రంట్ కటౌట్, చిన్న స్ట్రక్చర్డ్ స్లీవ్‌లు, సైడ్ కట్ స్టైలింగ్ పీస్ తో బ్లౌజ్ కూడా ఈ చీరకు అంతే మ్యాచ్ అయింది. ఫాతిమా లుక్ కేవలం స్టైలింగ్ వల్లనే కాదు.. తన హొయలుతోను మరో స్థాయి ఎలివేషన్ కి చేరుకుంది. ఫోటోషూట్ కోసం అందమైన భంగిమలతోను దంగల్ బ్యూటీ గుబులు రేపింది. మనీష్ మల్హోత్రా ఈ డిజైనర్ చీర – అందమైన బ్లౌజ్‌ను డిజైన్ చేసారు. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ఫాతిమ నటించిన తాజా చిత్రం %–%గుస్తాక్ ఇష్క్%–% ట్రైలర్ ఇటీవలే విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో విజయ్ వర్మ కథానాయకుడిగా నటించగా, నసీరుద్దీన్ షా ఫాతిమా తండ్రిగా నటించారు. ఇది ఒక అందమైన రొమాంటిక్ లవ్ స్టోరి. సంగీతం నేర్చుకోవడానికి వచ్చిన యువకుడు గురువు కుమార్తెను ప్రేమించాక ఏం జరిగిందనేదే ఈ సినిమా. ఇందులో ఫాతిమా నటనకు ఆస్కారం ఉన్న పాత్రను పోషించింది. ఈనెల 28న సినిమా విడుదల కావాల్సి ఉండగా, ఈరోజు ముంబైలో సెలబ్రిటీ ప్రీమియర్ ని చిత్రబృందం ప్లాన్ చేసింది. కానీ హీమ్యాన్ ధర్మేంద్ర మృతి అనంతరం సంస్మరణం గౌరవార్థకంగా ప్రీమియర్ ని చిత్రబృందం వాయిదా వేసుకుంది.

## ఆ రిమార్క్ తో అవకాశాలు కష్టమేనా?

ఈ మధ్య కాలంలో శ్రీలీల ఫేమస్ అయినంతగా మరో తెలుగు నటి వెలుగులోకి రాలేదు. అంజలి తర్వాత ఆమెను మించిన ఫాలోయింగ్ దక్కించుకున్న నటిగా పేరులోకి వచ్చింది. మహేష్, రవితేజ , బాలయ్య, నితిన్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో భాగమవ్వడంతో అమ్మడి కెరీర్ కి తిరుగుండదనుకున్నారు. వాటితో పాటు ఐటం భామగాను సంచలనమవ్వడంతో? కొన్నాళ్ల పాటు వెనక్కి తిరిగి చూడకుండా కెరీర్ సాగుతుందనుకున్నారంతా.

ఆ రకంగా అవకాశాలు కూడా అందుకుంది. కానీ తిరస్కరణలో అమ్మడిని ఇరకాటంలో పడేసినట్లు కనిపిస్తోంది.

**సెకెండ్ ఛాన్స్ అంత సులభం కాదు:** అఖిల్ ఈరోగా నటిస్తోన్న లెనిన్ చిత్రంలో వచ్చిన అవకాశం వదులుకున్న సంగతి తెలిసిందే. హిందీ సినిమాతో డేట్లు క్లాష్ అవ్వడంతో తెలుగు సినిమా ఛాన్స్ వదులుకుంది. అలాగే మరో స్టార్ హీరోకి జోడీగా కూడా ఛాన్స్ వచ్చింది. ఆ అవకాశాన్ని కూడా అమ్మడు చేతులారా వదులకుంది. మరి ఈ రకమైన పరిస్థితులతో టాలీవుడ్ లో ఛాన్సులు కష్టమేనా అంటే? సన్నివేశం అలాగే కనిపిస్తోంది. వచ్చిన అవకాశాలు వద్దనుకుని



వెళ్లిన నటీమణులకు టాలీవుడ్ సెకెండ్ ఛాన్స్ ఇవ్వదు. పూజాహెగ్డే, రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ కి అలాగే దూరమయ్యారు.

**శ్రీలీలకు ఆ పరిస్థితి తప్పదా?...** కెరీర్ పీక్స్ లో ఉండగానే ఇద్దరు తెలుగు బాలీవుడ్ కి వెళ్లారు. అటుపై మళ్లీ తెలుగులో నటించాలని ఉందని ప్రయత్నాలు చేస్తున్నా? ఎవరూ ఛాన్స్ లివ్వడం లేదు. శ్రీలీలకు కూడా ఆ పరిస్థితి తప్పదనే విమర్శ వ్యకమవుతుంది. ప్రస్తుతం శ్రీలీల చేతిలో ఉన్న ఒకే ఒక్క చిత్రం ఉస్తాబ్ భగత్ సింగ్. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. శ్రీలీల నటిగా బిజీగా ఉన్న సమయంలో కమిట్ అయిన ప్రాజెక్ట్ ఇది. కానీ ఇకపై కొత్త వకాశాలు అంత సులభం కాదు. గత రిజెక్షన్లను దృష్టిలో పెట్టుకుని ఇకపై మేకర్స్ అప్రోచ్ అవకాశం ఉంటుంది.

**రిజెక్షన్లు ఓ రిమార్క్ లా:** ఎంతటి ప్రతిభావంతురాలికైనా? రిజెక్షన్లు అన్నవి ఓ రిమార్క్ లా పడతాయి. సాయి పల్లవి విషయంలో కూడా ఇదే సందేహం వ్యక్తమవుతోందిప్పుడు. బాలీవుడ్ లో రామాయణం కమిట్ అయిన తర్వాత వచ్చిన కొన్ని ఆఫర్లను వదిలేసింది. అలాగే ఆమెని కథ తో మెప్పించడం కూడా ఏ దర్శకుడికైనా కత్తిమీద సాము లాంటిందే అన్న వాదన ఉంది. వెరసీ ఇవన్నీ సాయి పల్లవిని టాలీవుడ్ కి దూరం చేసేలా కనిపిస్తున్నవే. ఇలా మరి ఏడాది పాటు తెలుగు సినిమాలు చేయకుండా ఉంటే స్వీటీలా చప్పుడు లేకుండా ఉండాల్సిందే.




## ఫ్లాప్ మూవీ టైటిల్‌తో వస్తున్న విశాల్.. యాక్షన్ ఎంటర్‌టైనర్..




తమిళంతో పాటు, తెలుగులోనూ తన చిత్రాలతో అలరిస్తుంటారు విశాల్. ఆయన కథానాయకుడిగా సుందర్ సి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతోంది. దీనికి 'మొగుడు' అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం దాదాపు 5 నిమిషాల నిడివి ఉన్న వీడియోను పంచుకుంది. విశాల్ 36వ చిత్రంగా రూపొందుతున్న ఈ మూవీలో తమన్నా కథానాయిక. యోగిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. భర్తకు ఆర్డర్స్ వేసే భార్యగా తమన్నా కనిపించగా, ఒకవైపు విశాల్ ఇంట్లో పనులు చేస్తానే యాక్షన్‌తో అదరగొడుతున్నారు. యోగిబాబు కామెడీ నవ్వులు పంచుతోంది. కామెడీ యాక్షన్ మేళవించి సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'మొగుడులా ఉండటం ముఖ్యం కాదు.. మొగుడు మొగుడులా ఉండటమే ముఖ్యం. అర్థమైందా అత్తయ్యా.. ' అంటూ సీరియల్? హీరోగా యోగిబాబు డైలాగ్‌లు చెబుతూ నవ్వులు పంచుతున్నారు.

**రజనీని కాదని..** ఈ సినిమా కన్నా ముందు దర్శకుడు సుందర్ సి.. అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌తో పనిచేసే అవకాశం వచ్చింది. వీరి కలయికలో వచ్చిన తొలి చిత్రం 'అరుణాచలం' పెద్ద హిట్టయింది. మళ్లీ సుదీర్ఘ విరామం తర్వాత రజనీతో ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటించారు. కమల్‌హాసన్ నిర్మాణ సారథ్యంలో అది పట్టాలెక్కాల్సి ఉంది. అయితే, తాను ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకొంటున్నట్లు కొద్ది రోజులకే ప్రకటించారు. ఈ సినిమా నుంచి బయటికి వచ్చిన తర్వాత విశాల్‌తో మూవీ చేస్తున్నట్లు తెలిపారు. వీరి కాంబినేషన్‌లో గతంలో రెండు సినిమాలు వచ్చాయి. చాలా ఏళ్ల పాటు విడుదలకు నోచుకోని 'మదగజ రాజా' గత సంక్రాంతికి విడుదలై అనూహ్యంగా సూపర్ హిట్ అయింది. ఇప్పుడు మరోసారి అలాంటి మేజిక్‌ను రిపీట్ చేసినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. సుందర్ సతీమణి ఖుష్బూ ఈ సినిమా నిర్మాతల్లో ఒకరు కావడం విశేషం.

**ఫ్లాప్ మూవీ టైటిల్‌తో..** తెలుగులో కృష్ణవంశీ దర్శకత్వంలో గోపిచంద్, తాప్సి కీలక పాత్రల్లో 'మొగుడు' టైటిల్‌తో ఓ సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. 2011లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఏ మాత్రం మెప్పించలేకపోయింది. ఇప్పుడు అదే మూవీ టైటిల్‌తో విశాల్ కొత్త సినిమా రావడం గమనార్హం. అయితే, తాజా ప్రచార చిత్రం చూస్తే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సుందర్ సి దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది.

## డ్రాగన్ ఇంటర్నేషనల్ రిలీజ్!





సూపర్ స్టార్ మహేష్ హీరోగా నటిస్తోన్న వారణాసి గ్లోబల్ స్థాయిలో రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే 120 దేశాల్లో చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా రాజమౌళి రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఒక్క హిట్ తోనే మహేష్ ని ఇంటర్నేషనల్ స్టార్ ని చేయాలన్నది రాజమౌళి ప్లాన్. దీనిలో భాగంగానే పక్కా ప్రణాళికతో %వారణాసిని కనెక్ట్ చేసే ప్రయత్నంచేస్తున్నారు. రిలీజ్ అవుతున్న 120 దేశాలు లిస్ట్ బయటకు రావాల్సి ఉంది.

పాన్ ఇండియా సినిమాకు బాహుబలితో ఓ బాట వేసారని కొందరు భావిస్తుంటే? ఆ తర్వాత రిలీజ్ అయిన ఆర్ ఆర్ ఆర్‌తో ఏకంగా సిక్స్ లైన్ హేవేనే వేసారన్నది మరికొంత మంది అభిప్రాయం. ఇందులో ఆ మాటను బలంగా సమర్థించిన దర్శకుడు ప్రశాంత్ నీల్. తాను రాజమౌళినే స్ఫూర్తిగా సినిమాలు తీస్తున్నట్లు ఓ సందర్భంలో తెలిపారు. ఇప్పటి వరకూ నీల్ నుంచి రిలీజ్ అయిన కేజీఎఫ్, సలార్ రెండు పాన్ ఇండియాకే పరిమితమయ్యాయి. ఇతర దేశల్లో రిలీజ్ అయినా? అనుకున్నంతగా రెస్పాన్స్ రాలేదు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ తో తెరకెక్కిస్తోన్న డ్రాగన్ చిత్రాన్ని మాత్రం ప్రశాంత్ నీల్ కూడా అంతర్జాతీయంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. భారత్, అమెరికా, చైనా, రష్యా, జపాన్ లాంటి దేశాలతో పాటు వీలైనన్ని దేశాల్లో డ్రాగన్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. తాను రాసుకున్న కథ యూనివర్శల్ గా కనెక్ట్ అవుతుందని భావించి ఈ ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ కూడా తాను ఏ కథ రాసుకున్నా? ఆ కథకు ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తాడు. ప్రేక్షకుల్ని ఆ ప్రపం చంలోకి అంతే జీగా తీసుకెళ్లగల ప్రతిభావంతుడు. కేజీఎఫ్,సలార్ లు అలాంటి కాన్సెప్టులే. బ్యాక్ డ్రాప్ లు ఒకేలా అనిపించినా? కథని మాత్రం కొత్త కోణంలో నడిపించాడు. ఈ నేపథ్యంలో డ్రాగన్ కథ ఎలా ఉంటుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కానీ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ అవుతంది? అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ సినిమా కోసం తారక్ ప్రత్యేకంగా సన్నధమయ్యాడు.

లుక్ పరంగా చాలా మార్పులు తీసుకొచ్చాడు. మునుపటి కంటే బాగా స్లిమ్ లుక్ లోకి మారిపోయాడు. దీంతో ప్రతీ ఫ్రేమ్ లో తారక్ ఎంతగా హైలైట్ అవుతాడు? అన్నది అభిమానుల ఊహకే వదిలేయాలి. ప్రత్యేకించి తారక్ కు జపాన్ లో భారీ ఎత్తున అభిమానులున్న సంగతి తెలిసిందే. అక్కడ మాత్రం వీలైనన్ని థియేటర్లలో డ్రాగన్ రిలీజ్ కానుంది.

## బ్యాడ్మింటన్ కోర్టులో అషు రెడ్డి గ్లామర్ హీట్

సోషల్ మీడియా సెన్సేషన్గా, డబ్స్మాష్ వీడియోలతో పాపులర్ అయిన అషు రెడ్డి గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. జూనియర్ సమంతగా నెటిజన్ల మనసు గెలుచుకున్న ఈ బ్యూటీ, బిగ్ బాస్ షోతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. నిత్యం ఏదో ఒక గ్లామరస్ అప్డేట్తో ఇంటర్నెట్లో హల్చల్ చేయడం ఆమెకు అలవాటుగా మారింది. లేటెస్ట్ గా అషు రెడ్డి షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో సెగలు రేపుతున్నాయి. అమెరికాలోని ఫ్లోరిడాలో బ్యాడ్మింటన్ ఆడుతూ, ఆలివ్ గ్రీన్ కలర్ బ్యాక్లెస్ జంప్సూట్ ధరించి ఎంతో గ్లామరస్ గా దర్శనమిచ్చారు. చేతిలో రాకెట్ పట్టుకుని, వెనుక వైపు తిరిగి తన ఫిట్ బాడీని, స్టైలిష్ లుక్కు హైలెట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటున్నారు. ఆమె పెట్టిన ఆసక్తికరమైన క్యాప్షన్ లో ఆమెలోని మనోధైర్యాన్ని, ఫిట్నెస్ పట్ల ఉన్న శ్రద్ధను సూచిస్తోంది. 'చల్ మోహన్ రంగ' సినిమాతో వెండితెరకు పరిచయమైనా, ఆమెకు అసలైన గుర్తింపు తెచ్చిపెట్టింది మాత్రం 'బిగ్ బాస్' రియాలిటీ షోనే. హౌస్లో తన



ఆటతీరుతో, గ్లామర్తో, బోల్డ్నెస్తో ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అప్పటి నుంచి బుల్లితెరపై, వెండితెరపై వరుస అవకాశాలను అందుకుంటూ తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. కేవలం గ్లామర్కే పరిమితం కాకుండా, రామ్ గోపాల్ వర్మతో చేసిన బోల్డ్ ఇంటర్వ్యూలతోనూ అషు రెడ్డి ఇంటర్నెట్ను షేక్ చేశారు. ప్రస్తుతం ఆమె ఎక్కువగా విదేశీ పర్యటనలతో ఎంజాయ్ చేస్తున్నారు. ఖరీదైన కార్లు, లగ్జరీ లైఫ్స్టైల్తో సోషల్ మీడియాలో ఎప్పుడూ ట్రెండింగ్లో ఉంటారు. నటిగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తూనే, డిజిటల్ ప్లాట్ఫామ్స్లో తన సత్తా చాటుతున్నారు. సినిమా అవకాశాలు పెద్దగా లేకపోయినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం అషు రెడ్డి ఫాలోయింగ్ ఏమాత్రం తగ్గలేదు. ఇలాంటి గ్లామర్ ఫొటోషూట్లతో, ట్రెండీ రీల్స్తో తన ఫ్యాన్స్ను ఎప్పుడూ ఎంటర్టైన్ చేస్తూనే ఉంటారు. గ్లామర్ డోస్ పెంచుతూ, నెట్టింట తన క్రేజ్ను కాపాడుకోవడంలో అషు రెడ్డి ఎప్పుడూ ముందుంటారు. మరి అమ్మడు భవిష్యత్తులో ఏవైనా గ్లామరస్ ఛాన్సులు అందుకుంటుందో లేదో చూడాలి.

## అవమానించారని కసితో బెంజ్ కొన్న నటి!

ముంబై బ్యూటీ మృణాల్ ఠాకూర్ చిత్ర పరిశ్రమలో ఎలా ఎదిగందన్నది చెప్పాల్సిన పనిలేదు. బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చి అక్కడ సక్సెస్ అనంతరం వెండి తెరకు ప్రమోట్ అయింది. ఈ మధ్యలో ఎన్నో అవమానాలు...సవాళ్లు ఎదుర్కొంది. ఇండస్ట్రీలో బ్యాక్ గ్రౌండ్ లేకపోతే ఎదురయ్యే అన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కొంది. బాలీవుడ్ అనే మహాస ముద్రంలో తాను చేప పిల్లలా మొదలై పెద్ద చేపగా మారింది. అక్కడ నుంచి సీతారామంతో టాలీవుడ్ లోనూ సంచలన భామగా మారింది. కేవలం సక్సస్ మాత్రమే తనని ఇంత దూరం తీసుకొచ్చింది.

**చిన్న తనంలో అలాంటి అవమానం:** ఎన్నో హేళనలు..అవమానాల తర్వాత ఈ స్థాయికి చేరుకుంది. కొత్తగా వచ్చే వాళ్లకు పరిశ్రమలో ఇవన్నీ సహజమే. వాటిని పట్టించుకుంటే గమ్యాన్ని చేరడం అసాధ్యం. కానీ జీవితంలో మర్చిపోలేని ఓ సంఘటనని తనని బాలీవుడ్ వైపు స్ట్రాంగ్ గా ఉండేలా చేసిందని తెలుస్తోంది. ఇటీవలే అమ్మడు కష్టపడి సంపాదించిన డబ్బుతో లగ్జరీ మెర్స్ డెస్ బెంజ్ కారు కొంది. ఈ సందర్భంగా ఓ అవమానం గురించి మరోసారి గుర్తు చేసుకుంది. తన చేతుల్లో డబ్బులేని సమయంలో? చిన్న తనంలో తన తల్లిని చుట్టాలే కారు ఎక్కించుకోవాలంటే? ఆలోచించేవారుట.



**చుట్టాలందరిలో బెంజ్ నాకే ఉంది:** ఓ సారి అయితే కారు ఎక్కే అర్హతే తన తల్లికి లేదన్నట్లు అవమానించారట. అలా ఓసారి తన తల్లిని ఒంటరిగా వదిలేసి కారులో వెళ్లిపోయారట. ఆ సంఘటన గుర్తొచ్చినప్పుడల్లా తానెంతో బాధపడతానంది. ఆ ఘటన తర్వాత డబ్బు సంపాదించి ఖరీదైన కారులో అమ్మను తీసుకెళ్లాలని బలంగా డిసైడ్ అయిందిట. ఆ కల ఇప్పటికి నెర వేరిందని తెలిపింది. తమ బంధువుల్లో ఎవరికీ బెంజ్ కారు లేదని...తానే ఆ కారు మొదట కొన్న వ్యక్తిగా చెప్పు కొచ్చింది. ఇప్పుడా కారులో అమ్మను ఎక్కించుకుని తిరుగుతున్నప్పుడు ఆ పాత సంఘటనలు గుర్తొచ్చాయంది.

**మనుషుల నిజ స్వరూపం:** అప్పుడు వాళ్లు అవమానించారని..ఇప్పుడు వాళ్లను తక్కువ చేయడం తన ఉద్దేశం కాదని..దగ్గర అనుకునే వాళ్లు కొందరు ఎలా ఉంటారు? అన్నది డబ్బు లేనప్పుడే తెలుస్తుంది. డబ్బు లేనప్పుడు సమభావంతో చూసిన వాళ్లే గొప్ప మనసున్న వ్యక్తులు అవుతారంది. ఇప్పుడు తాను డబ్బు సంపాదించినా? డబ్బు లేని రోజుల్ని మాత్రం ఎప్పటికీ మర్చిపోనంది. ప్రస్తుతం మృణాల్ హిందీ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అలాగని తెలుగు సినిమాలకు దూరమవ్వలేదు. అడవి శేష్ హీరోగా నటిస్తోన్న డెకాయిట్ లో నటిస్తోంది. అలాగే అల్లు అర్జున్ హీరోగా నటిస్తోన్న 26వ చిత్రంలోనూ ఓ హీరోయిన్ గా నటిస్తోంది. వీటితో పాటు మరికొన్ని కమిట్ మెంట్లు కూడా ఉ న్నాయి. కానీ వాటి వివరాలు ఇంకా అధికారికంగా బయటకు రాలేదు.

గరుడ వార్త






హైదరాబాద్ : గ్రూప్-1 నియామకాలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు తీర్పు వాయిదా వేసింది. ఫిబ్రవరి 5న వెల్లడించనున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. తీర్పు కాపీ సిద్ధం కాలేదని న్యాయవాదులకు డివిజన్ బెంచ్ తెలిపింది. గ్రూప్-1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ స్టే ఇచ్చింది. దీనిపై టీజీపీఎస్సీతో పాటు ఎంపికైన పలువురు అభ్యర్థులు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా ధర్మాసనం స్టే ఎత్తివేసింది. నియామకాలు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని తెలిపింది. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని, పారదర్శకత లోపించిందనే కారణాలతో మార్కుల తుది జాబితా, జనరల్ ర్యాంకులను రద్దు చేయడంతోపాటు జవాబుపత్రాలను పునర్ మూల్యాంకనం చేయాలని, లేనిపక్షంలో తాజాగా పరీక్షలు నిర్వహించాలంటూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఆ తీర్పును సవాలు చేస్తూ టీజీపీఎస్సీతోపాటు.. ఇందులో ఉద్యోగాలు పొందిన పలువురు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఆ అప్పీళ్లపై హైకోర్టు గతంలోనే విచారణ పూర్తిచేసింది. దీనిపై నేడు తీర్పు వెలువరించాల్సి ఉండగా.. ఫిబ్రవరి 5కి వాయిదా పడింది.

## బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణి అప్పులు భారీగా పెరిగాయి: కిషన్‌రెడ్డి



హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్?ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారు" అని కేంద్ర మంత్రి విమర్శించారు.

## ఫ్యూచర్‌సిటీలో యూపీసీ వోల్ట్ సంస్థ రూ.5వేల కోట్ల పెట్టుబడులు



దావోస్: భారత్ ఫ్యూచర్ సిటీలో రూ.5వేల కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు యూపీసీ వోల్ట్ సంస్థ ముందుకొచ్చింది. ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఆ సంస్థ ఎంవోయూ చేసుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్యాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్‌తో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బృందం సమావేశమైంది. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిపి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్?ను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికిపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.




## మేడారంలో హెలికాప్టర్ సేవలు ప్రారంభించిన మంత్రి సీతక్క

మేడారం మహా జాతరకు విచ్చేసే భక్తుల కోసం హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెలికాప్టర్ రైడ్‌ను మంత్రి సీతక్క గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి.. భక్తుల కోసం రెండు హెలికాప్టర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి మేడారం వరకు హెలికాప్టర్ రైడ్ కోసం రూ.35,999, మేడారం పరిసరాల్లో విహారానికి రూ.4800 ధర నిర్ణయించారు.







## కర్ణాటకలో సీన్ రిపీట్.. కేవలం రెండు లైన్లు చదివి గవర్నర్ వాకౌట్

తమిళనాడు, కేరళ మాదిరిగానే కర్ణాటకలోనూ సీన్ రిపీట్ అయింది. కొత్త ఏడాదిలో కర్ణాటకలో తొలి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగ ప్రతులను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ చదవకుండా పక్కన పెట్టారు. 'ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ రెండు లైన్లలో తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం సభ నుంచి వెళ్లిపోయారు. ఈ వ్యవహారం గవర్నర్ కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య విభేదాలకు దారితీసింది. ఈ తీరుపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యగా సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు చేశారు. రెండేళ్లుగా గవర్నర్ థావర్‌చంద్ కాంగ్రెస్ సర్కారు తయారుచేసిన సభా ప్రసంగాలను ఉభయ సభల్లో యథావిధిగా చదివారు. అయితే ఈసారి తన ధోరణిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలతో తన ప్రసంగాన్ని సిద్ధంచేసిన తీరును ఆయన ముందుగానే ఆక్షేపించారు. దాంతో గురువారం అసలు ఆయన సభకు వస్తారా? రారా? అనే ఉత్కంఠ కనిపించింది. అయితే ఎట్టకేలకు సభకు వచ్చిన ఆయన్ను సీఎం ఆహ్వానించారు. దాంతో ఆ ప్రసంగంపై అభిప్రాయభేదాలు పరిష్కారం అయ్యాయనే అభిప్రాయం కలిగింది.

కానీ కొద్దిసేపటికే అలాంటిది ఏమీ లేదని అర్థమైంది. ఆయన కేవలం రెండులైన్లు చదివి సభ నుంచి వెళ్లిపోయారు.

**సుప్రీంను ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం: సీఎం...** "క్యాబినెట్ సిద్ధం చేసిన ప్రసంగాన్ని చదవకుండా తాను సిద్ధం చేసుకున్న ప్రసంగాన్ని గవర్నర్ చదివారు.

ఆయన రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదు. దీనిపై మేం నిరసన తెలియజేయనున్నాం. అలాగే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం" అని సిద్ధరామయ్య స్పందించారు.




గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. దాని స్వాధీనానికి బలప్రయోగం చేయబోమని దావోస్ వేదికగా చెప్పిన ట్రంప్.. తాజాగా సుంకాల విషయంలో వెనక్కి తగ్గారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టెతో ద్వైపాక్షిక సమావేశం అనంతరం ట్రంప్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని ఈయూ దేశాలపై అదనపు సుంకాలు విధిస్తానని గతంలో ట్రంప్ బెదిరింపులకు పాల్పడ్డారు. దీన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు తాజాగా తన సొంత ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు.

"నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టెతో చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయి. గ్రీన్‌లాండ్, ఆర్కిటిక్ ప్రాంత భవిష్యత్తు ఒప్పందానికి ఓ ఫ్రేమ్?వర్క్? రూపొందించాం. ఇది కార్యరూపం దాల్చితే అమెరికాతో పాటు నాటో మిత్ర దేశాలకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. అందుకే సుంకాలపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నాం. ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రావాల్సిన సుంకాలను విధించడం లేదు. 'గోల్డెన్ డోమ్' నిర్మాణం పైనా చర్చలు కొనసాగుతున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్‌లు దీనికి సంబంధించిన చర్చలు జరుపుతున్నారు" అని ట్రంప్ పేర్కొన్నారు. సుంకాలు విధించబోనంటూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని డెన్మార్క్ విదేశాంగ మంత్రి లార్స్ లోకే రాస్ముసెన్ స్వాగతించారు. ఇది చాలా సానుకూలమైన పరిణామంగా పేర్కొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్.. 270 మందికి జైలు శిక్ష

హైదరాబాద్: 2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్?లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

## కరాటే కళ్యాణిపై దాడి ఘటనలో యూట్యూబర్ నరేందర్ అరెస్ట్

హైదరాబాద్, జనవరి 22: సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణిపై దాడి ఘటనలో యూట్యూబర్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సిద్ధమౌని నరేందర్‌ను పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపల తిరుపతి దేవస్థానం పేరును దుర్వినియోగం చేస్తూ లక్కీ డ్రా పేరుతో కోట్ల రూపాయలు వసూళ్లు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని నరేందర్‌పై కరాటే కళ్యాణి గతంలో పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. రూ.399కే ఫార్చ్యూనర్ కారు, ఐఫోన్ వంటి బహుమతులు గెలుచుకోవచ్చని తప్పుడు ప్రచారం చేస్తూ అమాయకుల నుంచి నరేందర్ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆదిభట్ల సమీపంలోని వండర్లా పరిసరాల్లో ఫార్చ్యూనర్ కారు పేరుతో లక్కీ డ్రా ప్రచారం చేస్తుండగా.. నరేందర్?ను కరాటే కళ్యాణి రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అదే సమయంలో ఆమెతో పాటు పంజాగుట్ట పోలీసులు వెళ్లారు. ఈ క్రమంలో కళ్యాణిపై దాడి చేసేందుకు 10 మంది యత్నించారు. ఆమె చున్నీ లాగేసి భయపెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. దీంతో తనపట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు నరేందర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అతడిపై బీఎన్ఎస్ సెక్షన్లు 74, 75, 79, 115(2), 132, 351(2), 352 కింద కేసు నమోదు చేశారు. అయితే.. గతంలో మీర్?పేట్ పోలీస్ స్టేషన్?లో చైన్ స్నాచింగ్ కేసులో కూడా నరేందర్ నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. నరేందర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్?కు తరలించారు. అతడిపై మోసాలు, దాడి ఘటనపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

Printed, Published and owned by VISHWANATH V and Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, RNI Regd. No. TELTEL/2023/86207, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com